REGD. NO. 40A | విడిప్రతి 0-2-0 | 20-4-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 ‡ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 16

# గోపాలరెడ్డిగారి మంత్రివర్గంమీద, రంగాగారి పైన ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుని దుష్ప్రచారం!

## బాధ్యతగల వ్యక్తులు యిలాంటి ప్రసంగాలు చేయడాన్ని అరికట్టాలె

### ఆంధ్రభావ తరంగాలు

ఆంధ్ర–తెలంగాణా ఏకీకరణలో ఏర్పడబోయే రాష్ట్రానికి 'ఆంధ్రప్రదేశ్' అని పేరు పెట్టమని హైదరాబాద్ శాసనసభ తీర్మానించడం ముదావహమైనవిషయం. ఆంధ్ర శాసనసభ యిదివరకే యీపేరును సూచిస్తూ తీర్మానించింది. ఇరువురూ ఏకాభిప్రాయాన్ని ప్రకటించారు కాబట్టి 'ఆంధ్రప్రదేశ్' అని మార్పుచేయడంలో కేంద్రానికేలాంటి అభ్యంతరమూ వుండబోదు. ఈ విషయంలో విజ్ఞత ప్రదర్శించిన హైదరాబాదు తెలుగు నాయకులు అభినందనీయులు. ఇక రాష్ట్రాల జాబితాలో ఆంధ్రరాష్ట్రం పేరు మొదటిదిగా వుండగలదు.

ఏర్పడబోయేరాష్ట్రాన్ని 'కొత్త రాష్ట్రం' క్రింద పరిగణించాలని వచ్చినసవరణను ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు వ్యతిరేకించారు. అందువల్ల ఆ సవరణ ఆమోదింప బడలేదు. ఈ విషయంలోగూడా తెలంగాణా నాయకులు ఆంధ్ర శాసనసభను అనుసరించి, ఏ గొడవా లేకుండా చేయడం అభినందించదగిన విషయం.

★

ఇటీవల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరు సత్యనారాయణరాజుగారి ప్రకటనలు మితిమీరి పోయ్యాయి. చేసే పనికంటే, ప్రకటనలు గుప్పించడానికి అలవాటుపడిన అల్లూరువారు, గోపాలరెడ్డిగారి మంత్రివర్గంమీద, రంగాగారిమీద దండయాత్ర ప్రారంభించారు. బహిరంగ విషయంలో బాధ్యతారహితంగా ప్రసంగించాడని ఓబులరెడ్డిగారిని ఆక్షేపించే యీ మహానాయకుడు, గోపాలరెడ్డిగారి ప్రభుత్వం అభివృద్ధినిరోధకమైనదని బహిరంగసభల్లో విమర్శించడానికి వెనుదీయడంలేదు.

★

ఏమాత్రం జవాబుదారీ వున్నమనిషైనా గోపాలరెడ్డిగారి మంత్రిత్వంకంటే, ప్రకాశంగారి ప్రభుత్వం మేలని అనగలుగుతాడా?

ప్రకాశంగారి ప్రభుత్వం–అంటే అల్లూరువారి దృష్టిలో సంజీవరెడ్డిగారి ప్రభుత్వం–ఏమి అభివృద్ధికరమైన పనులు చేశారో కాస్త వివరించివుంటే బాగుండేది. ప్రపంచ చరిత్రలో లేనివిధంగా ఖైదీలందరిని విడుదలచేయడం అభ్యుదయమా? ప్రణాళికాయుతంగా దేశాభివృద్ధి జరుగుతున్న సమయంలో, ఎంతవస్తే మద్యోది లెక్కలు లేకుండా పదిరూపాయల లోపు శిస్తును రద్దుచేస్తూ ప్రకటించడం అభ్యుదయమా? బహుళ ప్రయోజన కారిదైన నందికొండ ప్రాజెక్టువిషయం తలపెట్టకపోవడం అభ్యుదయమా? వీటిలో ఏదిఅభ్యుదయమో ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షులు సెలవిస్తే బాగుంటుంది. భూసంస్కరణలు లేవేమి. పైగా వారు నియమించిన కమిటీనిచూస్తే, అభ్యుదయ సంస్కరణలకు ప్రకాశం మంత్రివర్గం ముఖ్యం కాదనేది స్పష్టమౌతుంది. ఇనాములు రద్దుచేయలేదు, రద్దుచేయుటకు ప్రయత్నం కూడా చేయలేదు.

ఇక ఆ మంత్రివర్గం అనుసరించిన అభ్యుదయకర విధానమల్లా, ఒక ప్రాంతానికే అంకితమైపోయి, ప్రాంతీయ దృష్టితో పరిపాలన సాగించడం. ప్రకాశంగారి మంత్రివర్గం పది కొందరు జిల్లాలకు సంబంధించినదనే భావమే లేకుండా పోయింది. అది ఏ నాలుగు జిల్లాల కొరకో ఏర్పడినట్లు ప్రజలు భావించేవారు. ఇది అల్లూరువారి దృష్టిలో అభ్యుదయం కాబోలు!

గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలో భూసంస్కరణల గొలికి యింకా అడుగులు జరుగబడక పోయుండవచ్చు. కాని మంత్రివర్గం తమదనే గొప్ప అన్ని జిల్లాల ప్రజలలో ఏర్పడింది. ఒడిదుడుకులు లేకుండా పరిపాలన సాగుతున్నది. రాష్ట్ర ఆర్థికస్థితి చక్కబడుతున్నది. రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక అభివృద్ధి కార్యాలు ప్రాంతీయతత్వాలకు అతీతంగా జరిగిపోతున్నవి. ఇనాముల బిల్లు రాబోతున్నది. ఈ విధంగా ఆందోళనలకు ఆస్కారం లేకుండా, ఏపనిజేసినా ముందువెనుకలు ఆలోచించి పనులు జరుగుతున్నవి. అభ్యుదయమంటే ముందు, ఒడిదుడుకులులేని పరిపాలన అవసరం. నిలకడైన విధానాలతో, నెమ్మదిగా పురోగమించడం శ్రేయస్కరం.

★

గోపాలరెడ్డిగారి మంత్రివర్గాన్ని విమర్శించే ముందు, తమ నాయకుడు సంజీవరెడ్డిగారు ఆ మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి అనే విషయం అల్లూరువారు గుర్తించుకోవలసి వుంటుంది. ప్రకాశంగారి మంత్రివర్గంలో సంజీవరెడ్డిగారి బాధ్యత ఎంతో, యిందులోనూ అంతే. గోపాలరెడ్డిగారి మంత్రివర్గం అభివృద్ధిపనులు చేయడంలేదని భావిస్తే, ఆ జవాబుదారీ ఒక్క గోపాలరెడ్డి

—తరువాయి 12 వ పేజీలో







మే నెలలో జరుగబోవు బుద్ధజయంతికి ప్రత్యేకంగా వేయబోవు పోస్టు స్టాంపుల నమూనాలు.

పై చిత్రంలో ఛత్రము, బోధివృక్షము, రావి రెమ్మలు కనుపిస్తాయి. ఇది ఆర్.డి. సిల్గా అనే ఆర్టిస్టు వ్రాశాడు.

ప్రక్కనున్న చిత్రంలో నిండు వెన్నెలలో బోధివృక్షంవున్నది. దీనిని సి. ఆర్. పక్రాషి వ్రాశాడు.

••• చందాలివ్వని పెద్దలు •••
కురుమందాపురం బాకి
రూ. 4-8-0 లు
(శ్రీకాకుళంజిల్లా)

వీరికి 7 కార్డులు, 2 వి. పి. లు, 1 రిప్లై కార్డు వ్రాసినాము. కాని రిప్లయికార్డుకు గూడా జవాబులేదు. ఈ కొద్దిపాటి చందాకు యింతటి మొండితనం వహించడం ఆశ్చర్యం. యింతటనైనా బాధ్యతను గుర్తించి నాగరికతను గమనించి చందా పంపి సహాయపడవలెనని కోరుచున్నాము.

ఇట్లు,
నెల్లూరు వెంకట్రామానాయుడు.
పత్రికాధిపతి.

# స్టాలిన్ అడుగుజాడలలో కృశ్చేవ్ వర్గం!

## వ్యతిరేకుల ఏరివేతకు స్టాలిన్ పద్ధతులనే కృశ్చేవ్ వర్గం అనుసరిస్తున్నది. కమ్యూనిజం మూలసిద్ధాంతంలో మార్పు రానంతకాలం స్టాలిన్‌ను తెగిడినంతమాత్రాన ఏదో మార్పు వచ్చినట్లు వూహించడం కేవలం పగటి కల మాత్రమే కాగలదు!

శ్రీ జి. సి. కొండయ్య

(6-4-56 సంచిక తరువాయి-సం.జ.రై)

లెనిన్ వీలునామా (రిపోర్టు) అనే వాంశముపై లెనిన్ మరణం తర్వాత రష్యాలో పెద్ద గల్లంతు జరిగింది. లెనిన్ వీలునామాను స్టాలిన్ దాచివేసి, సత్యమును మభ్యపరచాడని, ఆ వీలునామా ఇప్పుడు రికార్డులు శోధిస్తే దొరికిందని వార్తలు.

లెనిన్ రివాల్వరుతో కాల్చబడిన తర్వాత ఆయన పక్షవాతమునకు గురి అయ్యారు. అస్తవ్యస్తంగా ఆయన జీవితం తయారు కాగానే ఒక వీలునామా — అంటే రష్యన్ పార్టీపై తన అభిప్రాయములను ఒక రిపోర్టు క్రింద వ్రాశారు. ఆయన మరణించగానే ఆయన సతి కృపస్కాయా దానిని — ఆనాటికి ప్రముఖ బోల్షివిక్కుగా పరిగణించబడిన కమనోవ్ చేతికిచ్చింది (కమనోవ్‌ని తర్వాత ద్రోహిక్రింద ప్రకటించి చంపివేసిరి). దానిపై ట్రాట్‌స్కీ తదితరులు తీవ్రమైన చర్చను పొలిట్‌బ్యూరోలో లేవనెత్తి—దానిని పార్టీ మహాసభలో చర్చకు పెట్టాలని పట్టుపట్టారు. అప్పటికే స్టాలిన్ వర్గ ప్రాబల్యంలో నుండిన కమిటీ ఆ వాదనను త్రోసివేసి—అట్లాంటి వీలునామా లేనే లేదని ప్రకటించాలని నిర్ణయించింది. ఎట్లాగో యీ వీలునామా విషయం రష్యాఅంతటా ప్రాక్కిపోయింది. ఆరోజులలో కమ్యూనిస్టు అభిమాని, మార్క్సిస్టుగా పేరుపొందిన మాక్స్ ఈస్ట్‌మాన్, రష్యానుండి యీ వీలునామా కాపీని ఒకటి న్యూయార్కు టైమ్సు పత్రికకు పంపారు. దానితో లెనిన్ వీలునామాపై పెద్ద రాద్ధాంతం చెలరేగింది. అట్టివీలునామా అనేదే లేదని, అది శత్రుఏజంట్ల కల్పితమని స్టాలిన్ పార్టీ కార్యదర్శిగా బల్లగుద్ది ప్రకటించాడు. కాని లోకం నమ్మలేదు. రష్యాలో దాని విషయమై మరింత ఆందోళన కలిగింది. ట్రాట్‌స్కీ వర్గం దీనిపై పెద్దగోడవలేపింది. స్టాలిన్ కార్యదర్శిగా వుండను అనర్హుడని, ఆవీలునామా సారాంశం.

పార్టీ యంత్రమును స్వాధీనం చేసుకొనిన స్టాలిన్ ట్రాట్‌స్కీని దేశ బహిష్కరణచేసి, ఎట్టకేలకు విధిలేక "వీలునామా అనేది వున్న విషయం వాస్తవమే — కాని అది ప్రకటించడం అనవసరమని పార్టీ అభిప్రాయ పడింది" అని చెప్పి ఆత్మ విమర్శ చేసుకొన్నాడు. ఆనాటికే కృశ్చేవ్, బుల్గానిన్‌లు పార్టీలో అగ్రనాయకులే. స్టాలిన్‌కు వంతపాడి లెనిన్ వీలునామా ద్రోహుల కల్పితమని తెగచెప్పిన పెద్దలు — ఇప్పుడు లెనిన్ వీలునామాను అడ్డంపెట్టుకొనడం నిజంగా విచిత్రమే. వీలునామాను అణగద్రొక్కినప్పుడు అది అన్యాయమన్న వారిని శత్రుఏజంట్లని తెగనాడిన రకం, తర్వాత లెనిన్ వీలునామా వున్నదని స్టాలిన్ ప్రకటించినప్పుడు బయటపెట్టమని అడగలేని రకం, స్టాలిన్ గతించిన నాలుగేండ్లకు ఇక సమాధినుండి ఏ పరిస్థితులలోనూ లేవలేడు లెమ్మని నమ్మకం కలిగిన తర్వాత అది మాట్లాడడం, అంతేగాకుండా అట్టివిషయాలపై వీరోచితంగా పోరాడిన ట్రాట్‌స్కీ ఇప్పటికీ ద్రోహిఅనే భావిస్తామనడం విన్న తర్వాత యీ రాజకీయాలలో నైతిక విలువలేమిటా అనే విషయం ఎవరికయినా మననుసవస్తుంది.

విజనోస్కీని (1948 - ప్లానింగ్ అధ్యక్షుడు) ఇంటికి పిలిచి — "తెల్లవారేలోపల నీవు చస్తావా — నన్ను చంపమంటావా" అని స్టాలిన్ అడిగాడని — విజనోస్కీ ఇంటికొచ్చి చనిపోయ్యాడని కృశ్చేవుకు 1956 లో తెలిసిందా? స్టాలిన్ రాజ్యంలో ఇట్లాంటివి ఎన్ని జరిగాయో లెక్కలేదు. కాని అసలు సంగతేమిటంటే కృశ్చేవ్ గాని, మైకోవాన్ గాని, ఎవరూ ఏ సందర్భంలోనూ స్టాలిన్‌ను ఇట్లా అని ప్రశ్నించిన పాపానపోలేదు. సరిగదా 19 వ మహాసభలో "స్టాలిన్ అఖండవిజ్ఞాన వెలుగుజాడలలో రష్యాయేగాక విశాలవిశ్వం సోషలిజంపు-కాంతిని అందుకొంటుంది." అని ఒకరంటే "సర్వ ప్రపంచానికి వేగుచుక్క, శ్రామిక విముక్తదాత" అనిమరొకరు స్తుతించారు. ఇప్పుడిట్లా అనేయటానికి ఏమిటి సమాధానం? స్టాలిన్‌ను ఎదిరించడం మృత్యువుతో చెలగాటమేనని — అందువలన ఏమీ చేయలేక పోయామని అంటారు నేటినాయకులు. అంటే ఏమిటని? కృశ్చేవ్‌లాంటి రాజకీయ యోధులు, ప్రపంచ విముక్తి దాతలే స్టాలిన్‌ను ప్రశ్నించలేక పొయ్యారంటే — ఆరాజ్యంలో ఇకమామూలు ప్రజల నోళ్లు ఎంతఘోరంగా మూతపడి వుంటాయో వూహించవచ్చు. కాని నేటినాయకులు అది అంగీకరించరు. ట్రాట్‌స్కీ స్టాలిన్ సంఘర్షణతర్వాత, కమనోవ్, జినోవీవ్, బుఖారిన్‌లతో సంఘర్షణలాగానే - కమ్యూనిస్టు పార్టీలు స్టాలిన్ వర్గీయులలో కృశ్చేవ్ పడుతున్న సంఘర్షణ నేటిమార్పుకు అర్థం.

రష్యాలో వేరుపడిన టిటో, ప్రభుత్వ నిర్వహణ విషయంలో కాకపోయినా పద్ధతికి కొంతస్వేచ్ఛ ఇవ్వక తప్పలేదు. అట్లానే కృశ్చేవ్ వర్గం కొన్ని రంగాలలోనయినా కొంతస్వేచ్ఛకు తావివ్వక తప్పదు అనేవాదం కొంతమంది చేస్తున్నారు. కాని ఇరువదవ మహాసభలో కృశ్చేవ్ నోటినుండి వెలువడిన "మాపద్ధతిమాది - ఎవరికివారిదిన పద్ధతివారిది" అనే ధోరణిని పరిశీలిస్తే కనుపించేది ఒక్కటే. స్టాలిన్‌న్ను దుయ్యపట్టినా తమ పద్ధతులు మాత్రం అట్లానే వుంటాయని, అందువల్ల తమ విషయాలు ఎవరు పట్టించుకోకూడదనేగదా?

అంతేగాదు యీ వివాదం తర్వాతజరిగిన, జరుగుచున్న ఘటనలుమాత్రం ఏదో పెద్దమార్పు రానున్నదని వూహించను తోడ్పడవు.

స్టాలిన్‌ను హంతకుడని చెప్పే కృశ్చేవ్, మాలెంకోవ్ వర్గమే బెరియాను, ఆరతితో మరి ఆరుగురు మంత్రులను కాల్చివేంపారు. వారి తర్వాత బెరియావర్గంక్రింద మూడువేలమందిని హరిమార్చింది నేటిపరిపాలకులే. తమకు వ్యతిరేకులనుకున్నవారిని ఎప్పటికప్పుడు డిస్‌మిస్ చేయడం సాగిపోతూనేవుంది. ప్రభుత్వమునకు కంగారెత్తించేలా అల్లరిచేసేవారిని అదుపులో

—తరువాయి 10 పేజీలో


కాకర్ల కావమాక్షయ్యగారి పక్షవాత నివారణౌషధం

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుధిరవాతం, చచ్చు, తిమ్మిర్లనాత్యరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కు గల ఔషధము మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకుమించినది ప్రపంచంలో లేదు.

ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేద కేసరి' — 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య, పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.



వృత్తివిద్య-గ్రామపరిశ్రమలు (16 చార్టరుసెట్)

నూతనముగ వెలువడినవి — ఇందులోని పటములు పిల్లలకు అత్యంత ఉపయోగకరమైనవని విద్యాసంస్థలవారిచే కొనియాడబడినవి

(1) వ్యవసాయము (5) కంచరము (9) కొబ్బరి-తాటిపరిశ్రమ (13) చబ్బుపరిశ్రమ
(2) నూలుపరిశ్రమ (6) దర్జీపని (10) వెదురుబుట్టలల్లుట (14) అట్టపని, బైండింగు
(3) వర్రంగము (7) కుట్టుపని (11) పాగవారక్రాఫ్టుచేయుట (15) కాగితపుపరిశ్రమ
(4) కమ్మరము (8) కోళ్లపెంపకం (12) చర్మపరిశ్రమ (16) తేనె పరిశ్రమ

20. × 30" సైజు పటములు ధర 16 గల సెట్టు రూ. 3—0—0 లు.

వేంకట్రామా అండ్ కో., - ట్రంకురోడ్డు - నెల్లూరు


# వ్రాయాలనేవ్రాస్తున్నా

'క్రిటిక్'

ధరలు పెరిగితే దరిద్రం తీరుతుంది - అని ఒక రాజకీయ వేత్త కొత్త సిద్ధాంతమును యిప్పుడు బయట పెట్టారు. జీవితావసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. కారణమేమిటని ఎవరైనా అడుగుతారని ముందే హెచ్చరిక పడ్డట్టు ఆ నాయకుని నాలుక ఆ మాటల సరఫరా చేసింది. అసలింతకూ ధరలు ఎందుకని పెరిగినట్లూ? అని నేను బుర్రకదలించి ఆలోచించాను. సరుకుల కొరత వున్నప్పుడు ధరలు పెరుగుతాయనేది మామూలు మార్కెట్టు మాట. అతివాద రాజకీయ నిఘంటువులో యీ మార్కెట్టు రొగుడు దిగుడులకు అర్థం చెప్పను ఓ సిద్ధాంతమే వెలసింది. దాని ప్రకారం సరుకుల వుత్పత్తి అధికమైతేకూడా ధరలు పెరుగుతాయి. ఎలాగంటే పెట్టుబడిదారులు ప్రజాఅవసరాలకుగాక, లాభాలకొరకు సరుకుల వుత్పత్తి చేస్తారు. వుత్పత్తి సాధనములు వ్యక్తిగత ఆస్తికావున -సమష్టిగా, ప్లానుగా వుత్పత్తిసాగదు. ఒకరికొకరు పోటీపడి సరకుల వుత్పత్తిసాగిస్తారు. ప్రజల కొనుగోలు శక్తికి మార్కెట్టులో సరకులనిలవ అధికమౌతుంది. ఫలితం ధరలు పడిపోతాయి, అందుకని నిలవలను సముద్రంలో పోయడం, తగలవేయడం జరుగుతుంది. అప్పుడు తిరిగి ధరలు పెరుగుతాయని మార్క్సిజమును అడ్డంపెట్టుకుని మాట్లాడే వారి ధోరణి.

కాని యీ సూత్రం కమ్యూనిస్టుదేశాలకు, ప్రధానంగా రష్యాకు అనువర్తింపచేసి చెప్పరు. ప్రపంచంలో మరేదేశంలోనూ లేని ధరలు అక్కడున్నాయి. చెప్పులజత రూ. 200/-లు. సరకుల కొరతేమైనా వుందా ఏమిటని అడిగామా - అప్పై తప్పులు తిప్పలు ఆశేస్తారు. మరెందుకయ్యా అంతధర అంటే - సమాధానం వుండదు. అది ఒక రాజకీయం. ఇక రెండవ రాజకీయం: యీ మధ్యన మనదేశములో వినిపించే రాజకీయం - ధరలు పెరగడం వలన దరిద్రం తీరుతుందనడం. రూపాయకు రెండు సేర్లు వచ్చే బియ్యం ఒకసేరైతే - రైతుకు నాలుగణాలకు దొరికే నాగలికర్ర రూపాయి అయితే బాగుపడేదెల్లాగయ్యా అంటే - అదేమిటయ్యా - ఆ మాత్రం తెలియదా? అమ్మేది వారే, కొనేదివారే - అందువల్ల నష్టమేమిటని మరోపరిష్కార గుళికను బయటకు తీయడం జరుగుతుంది. పోనీ యీవాదాన్ని చూద్దాం. ధాన్యంపై అమ్మకపుపన్ను పడేందనుకొండి. అల్లాగే అనేకసరకులు - చింతపండులోసహా పన్ను చెల్లించాలనుకొండి - రేమిటి జరిగేది? అమ్మేవాడికి పెరిగినధర అంతారాదు. కొనేవాడికేమో అధికధర తప్పదు. అల్లా అంతా ధరపెంపకంమాత్రం అమ్ముకోవాలి. ఇంతకీ ఈ పెరుగుదు ఎవరుతిన్నట్లు అనే సందేహం మిగులుతుందికదూ - అదేప్రభుత్వానికి పన్ను రూపంలో ముట్టుతుంది. పన్ను అన్నారుకావున పన్ను అలా అయితే, దాన్ని అణాన్నరగా వ్యాపారి పెంచివేసినా నాదంలో నాదం కలిసిపోతుంటుంది. సరకులధరలు చుక్కలంటుతుంటాయి. జనం ఇరకాటాన పడిపోతుంటారు. ఇది అసలు వున్న సంగతి.

దీనిని మన మంచికేనంటాడు మహానాయకుడు. ఎందుకాఅని ఆలోచించండి, అసలు కథ బయటికొస్తుంది. బడ్జెట్‌లు ఎప్పుడు పడితే అప్పుడు, ఎప్పుడు పడితే అప్పుడు లోటు పడిపోవడం, పరిపాలకులకు అది పూర్తిస్థాయిను

—తరువాయి 10 పేజీలో

—ఈవారంలో—

# మన దేశం

- కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి నెహ్రూ జేసిన విజ్ఞతాయుత సూచనను పాక్ ప్రభుత్వం నిరాకరించడం శోచనీయం.
- కాందిశీకులపట్ల భారత ప్రభుత్వం ఉదాసీనం వహిస్తున్నదనడం వాస్తవం కాదు.
- ద్వితీయ ప్రణాళిక లోటును భర్తీ జేయుటకు ఋణగ్రస్త ఆర్థిక విధానమే ప్రత్యామ్నాయ మార్గం.
- రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లు చర్చలలో పార్లమెంటు సభ్యులు విజ్ఞతను దేశభక్తిని ప్రదర్శించాలె.



ఇటీవల నెల్లూరులో జరిగిన వ్యవసాయ పారిశ్రామిక పశుప్రదర్శనంలో, తమ స్టాలువద్దకువచ్చిన మంత్రి చంద్రమౌళిగారిని పుష్పమాలాలంకృతులనుగావిస్తున్నారు- ఆంధ్రభోగ్ మిల్లు అధిపతి శ్రీ జి. బాలకృష్ణారెడ్డిగారు.

## కాశ్మీర్ సమస్య

ప్రస్తుత యుద్ధవిరమణ శ్రేణి ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవలెనని పాకిస్తాన్ ప్రభుత్వానికి నెహ్రూ చేసిన సూచన ఎంతో విజ్ఞతతో కూడివట్టిది. కాశ్మీరు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవలెననే భారత ప్రభుత్వ ఆతురతను, సహృదయాన్ని నెహ్రూ సూచన స్పష్టం చేస్తున్నది. ప్రధాని నెహ్రూ ఢిల్లీ బహిరంగసభలో చేసిన ప్రసంగంలో అట్టి ఉదార భావాలను వెల్లడించడం జరిగింది. కాని నెహ్రూ చేసిన సూచనను పాకిస్తాన్ ప్రధాని నిరాకరించడం శోచనీయం. అంతేకాదు, పాక్ ప్రధాని అసోసియేటెడ్ ప్రెస్ విలేకరితో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం పలుకబోశారు; జనవాక్య నిర్ధారణ, స్వయం నిర్ణయాధికారం ప్రస్తావించారు. పాక్ ప్రధాని మహమ్మదాలీ యీ వైఖరిని ప్రదర్శించడంలో వింతలేదుగాని, డాక్టర్ ఖాన్ సాహెబ్ ఇట్టి అభిప్రాయాన్నే పత్రికావిలేకరుల గోష్ఠిలో వెలిబుచ్చడం ఆశ్చర్యకరమైన విషయం. ఇండియా ప్రభుత్వం అంతర్జాతీయ హామీలను భగ్నపరుస్తున్నట్లుగా, నిందారోపణ చేస్తున్నారు పాకిస్తాన్ నాయకులు. కాని గత ఎనిమిదేండ్ల చరిత్రను సింహావలోకనం జేస్తే ఎవరు ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించిందీ సుబోధకం కాగలదు. కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వైఖరిని అవలంబిస్తున్నది. పాకిస్తాన్ బెదరింపులు చూస్తే అమెరికా సైనిక సహాయంతో కాశ్మీరును సాధించాలని చూస్తున్నది. ఈ పద్ధతిన కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదనే విషయం పాకిస్తాన్ నాయకులు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. న్యాయంగా భారత భూభాగంలో చేరవలసిన ప్రాంతాన్ని వదలుకోడానికికూడా ఇండియా ప్రభుత్వం సంసిద్ధమౌతుండగా, అందుకు విరుద్ధంగా సైనిక చర్యలద్వారా కాశ్మీరుసమస్యను పాకిస్తాన్ పరిష్కరింప బూనడం శోచనీయం.

◆ ◆ ◆

## కాందిశీకుల వలస

పాకిస్తాన్‌లో యిటీవల జరిగిన సంఘటనలు - ముఖ్యంగా రాజ్యాంగ విషయికమైన మార్పుల తర్వాత పాకిస్తాన్ అల్పసంఖ్యాకులైన హిందువులు అక్కడ నివసించటం సాధ్యం కాదనిస్పష్టమైంది. దానిపర్యవసానమే తూర్పు పాకిస్తాన్‌నుండి మహోధృతంగా సాగుతున్న కాందిశీకుల వలస. రోజూ పాకిస్తాన్‌నుండి రెండు వేలమంది యిండియాకు వలస వస్తున్నారంటే కాందిశీక సమస్య ఎంతతీవ్రరూపం ధరించినున్నదీ తెలియగలదు. ఈ దుర్భర పరిస్థితికి బాధ్యులు పాకిస్తాన్ ప్రభుత్వమూ, దాని నాయకులు. మంచినిఆశిస్తూ, చెడునుధైర్యంగా ఎదుర్కొనడానికి సంసిద్ధం కావడమే భారత ప్రభుత్వ విధానమైవుంది. పశ్చిమ బెంగాలులో నూరుకుపైగా కాందిశీక శిబిరాలను నెలకొల్పి కాందిశీక సంక్షేమం గురించి భారత ప్రభుత్వ పునరావాస శాఖ నిరంతరం కృషిజేయడం ముదావహమైన విషయం. వలసవచ్చే వారిపై కొన్ని నిర్బంధాలుంచుతున్నారని కొందరు విమర్శించేవారుకూడ లేకపోలేదు. కాందిశీక సమస్య గొప్ప మానవ సమస్య. దీనిని తమ స్వప్రయోజనాలకు రాజకీయ పార్టీలు కొన్ని వుపయోగించుకో ప్రయత్నించడం సమంజసం కాదు. ఇంతకు పూర్వంమాదిరిగాకుండా కాందిశీక సమస్య అరాజకానికి దారితీయకుండా, ఒక ప్లాను ప్రకారం కాందిశీకులకు పునరావాసం కల్పించుటలో ఆలస్యం, కొన్ని నిర్బంధాలుండక మానవు. ప్రతిగంటకూ లక్షరూపాయల చొప్పున కాందిశీకుల నిమిత్తం ప్రభుత్వం వ్యయం చేస్తున్నది. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో 91 కోట్ల రూపాయలు కాందిశీకులకై ప్రత్యేకించబడినవి. అలాంటప్పుడు కాందిశీకులపట్ల ప్రభుత్వం ఉదాసీనం వహిస్తున్నదనివిమర్శించడం సమంజసం కాజాలదు.

◆ ◆ ◆

## ద్వితీయప్రణాళిక: ఎదుర్కొనవలసిన చిక్కులు

విశ్వవిద్యాలయాల కాలేజీల ప్లానింగ్ గోష్ఠిలో ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్ గారు ఉపన్యసిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయావకాశాలపై అనుమానాలను వెల్లడించారు. ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగానికి పెట్టదలచిన ఖర్చు 4800 కోట్లను మించవచ్చునని, దేశరక్షణ, అణుశక్తి, పోస్టు వుత్పత్తి, మాట పరిశోధన మున్నగు వాటికి అదనంగా 400 కోట్ల పెట్టుబడి అవసరమనీ, విదేశాలనుండి 800 కోట్లవరకు పెట్టుబడి వస్తుందని చేసిన అంచనా నెరవేరదనీ, 400 కోట్లను మించి విదేశాలనుండి సహాయం రాకపోవచ్చుననీ, కొత్తపన్నులద్వారా ఏటా 50 కోట్లను అదనంగా కేంద్ర ప్రభుత్వం సేకరించవలసియుంటుందనీ, ద్వితీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలోనే 350 కోట్ల రూపాయల కరెన్సీనోట్లు అచ్చుచేస్తున్నారనీ, దీనిపరిణామం (ద్రవ్యోల్బణం) ఎట్లావుంటుందో చూడాల్సివుంటుందనీ, ఇంతజేసినా 400 కోట్ల కొరత వుంటుందనీ ఈలోటును ఎట్లా భర్తీ చేయాలో ఊహించడం లేదని, ప్రజల మనస్సులలో సంద్రగోళాన్ని కలిగించారు ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్. దేశ్‌ముఖ్ వ్యక్తంజేసిన వన్నీ వాస్తవికమైన యిబ్బందులే. ప్రణాళికను అమలుజేయడంలో ఎదుర్కొనవలసిన చిక్కులను ప్రజలముందుంచినందుకు ఆర్థికమంత్రిని అభినందించవలసియుంది. ఆ చిక్కులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఎట్టిచర్యలో పాయాలను అవలంబించునో ఆర్థికమంత్రి తెలియజేసియుంటే సమంజసంగావుండేది. ఆర్థిక నిపుణుల సలహాలు సంప్రదింపులు ఎక్కువయ్యేకొలదీ గందరగోళంకూడా ఎక్కువవుతుండటంవల్ల ఆర్థికమంత్రిగూడా గందరగోళ పడుతున్నారు. లోటును భర్తీ చేయుటకు మళ్ళీ పన్నులు వేయడం, విదేశీ సహాయానికి పోవడం, లేక అదనంగా కరెన్సీనోట్లు అచ్చువేసి ఋణగ్రస్త ఆర్థిక విధానాన్ని అనుసరించడం అవసరం కావచ్చు. పెట్టుబడి కొరతను తీర్చడానికి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి ప్లానింగ్ కమిషన్ నియమించినసలహా సంఘాలే అనేక ఆచరణసాధ్యమైన సలహాలు యిచ్చివుండగా, ప్రణాళిక విజయావకాశాలను గురించి భయాందోళనలను ప్రకటించనక్కరలేదు. అభ్యుదయకర మార్గాలను అనుసరించగలిగితే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుంది; దేశం అభ్యుదయ పథంలో పురోగమిస్తుంది.

◆ ◆ ◆

## రాష్ట్రాల పునర్నిర్మాణం


రాష్ట్రాల పునర్నిర్మాణంబిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది. పన్నెండు ఏ. బి. తరగతి రాష్ట్రాలలో నాలుగు రాష్ట్రాలు మాత్రం బిల్లును యథాతథంగా ఆమోదించాయి. మిగతావి కొన్నిమార్పులను సూచించాయి. రాష్ట్ర శాసనసభలు సూచించిన మార్పులలో ప్రధానమైనవి—హైద్రాబాదు, మైసూరు శాసనసభలవి. హైద్రాబాదు శాసన సభ బొంబయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రలో చేర్చాలని చేసిన సవరణ కొత్త చిక్కులను తెచ్చిపెట్టున్నది. బొంబయి నగర భవితవ్యంపై యింకా వాదోపవాదాలు ఒక కొలిక్కిరాలేదు. వింధ్యప్రదేశ్‌ను తమ రాష్ట్రంలో కలపాలని యు. పి. శాసనసభ; పర్లాకిమిడిని బళ్లారిని ఆంధ్రలో చేర్చాలని ఆంధ్ర శాసనసభ తీర్మానించడం జూస్తే కట్టకడపటి భాషా రాష్ట్రవాదయుద్ధాలు యింకా కొనసాగించబడగల అవకాశం లేకపోలేదు. పశ్చిమబెంగాలు విలీకరణ ప్రతిపాదన ఆమోదించ బడేట్లులేదు.

—కొంత 10వ పేజీలో

# కాందిశీకుల నిమిత్తం గంటకొక లక్షవ్యయం!


సౌందర్యోపాసకులకు నూతన కానుక!

అశోకా రాయల్ టాల్కం పౌడరు డీలక్సు




నూతనం గాతయారైన ఈ పౌడర్ - మేలురకం వస్తువులతో నిపుణులచేత తయారైనది. రోజంతా నూతనోత్సాహంగా, హాయిగా, చల్లగా, శాశ్వత సువాసనతో ఉండడానికి మీకు సహాయపడుతుంది. నేడే ఉపయోగించండి.

అందమైన 2 సైజుల డబ్బాలలో దొరకును. వెంటనే మీ డీలరును విచారించండి.

విజయా కెమికల్సు - మద్రాసు-7.

**జమీన్ రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరానికి | 6—8—0 |
| అర్ధ సంవత్సరానికి | 3—8—0 |
| విడిప్రతి | 0—2—0 |



### నెల్లూరు జిల్లా కోర్టులో
O. P. No 25 of 1956.

In the matter of Sura Pitchamma, Sura Pichi Reddy —Petitioners.

(1) అల్లంపాటి మాలకొండారెడ్డి (2) ఆ సావిత్రమ్మ, సాకిన్ - పంబిపాడు గ్రామం, ఆత్మకూరు తాలూకా —రెస్పాండెంట్లు.

యీ నెంబరున మైనరు సూరా పిచ్చమ్మను పిటీషనరును గార్డియన్‌గా నియమించమనిన్నీ, రెస్పాండెంట్లను, మైనరును తనకు స్వాధీనపర్చమనిన్నీ కోరుచూ పిటీషనరు పిటీషన్ దాఖలు చేసికొనియున్నందుకు రెస్పాండెంట్లకు నోటీసు కుగాను 23—4—56 తేదికి వాయిదా వేసియున్నది. కాన యిందువిషయమై ఆక్షేపణలున్నయెడల పై తేదీన పగలు 10 గం॥కు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టుకుహాజరై తెలుపుకోవలయును.

—ఆర్. వి. గోవిందరావు, పిటీషనరు అడ్వొకేటు.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. P. No. 4 of 1956.

(1) చెరుకుమూడి సుబ్బయ్య (2) ఆ సుందర రామయ్య ... —పిటీషనర్లు.

చెరుకుమూడి అయ్యాశంకరయ్య —రెస్పాండెంటు.

యీ నెంబరున పిటీషనర్లు తల్లిన్నీ, రెస్పాండెంటు భార్యయున్నూ అయిన లేటు చెరుకుమూడి శేషమ్మ పేరుతో నెల్లూరు కో-ఆపరేటివు అర్బన్ బ్యాంకి డిపాజిటులో యుండు రూ. 2500/-లు పిటీషనర్లు రాబట్టుకొనుటకుగాను సక్సెషన్ సర్టిఫికేటు నిమిత్తం పిటీషనర్లు పిటీషన్ దాఖలు చేసియున్నారు. గనుక ఇందు విషయమై ఎవరికి ఏ లాటి ఆక్షేపణలున్నను 27—4—56 తేదిన పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరై తెల్పుకోవలయును.

—పి. రాజగోపాలరావు, పిటీషనర్లు అడ్వొకేటు.

### నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో
A S. No. 11 of 1956.

పూలుకూరు లక్ష్మీనరసింహాచారి ... —అప్పిల్యాంటు.

(1) బోడం సుబ్బరామయ్య (2) ఆ క్రిష్ణమ్మ మల్లాం గ్రామం - గూడూరు తాలూకా ... —రెస్పాండెంట్లు.

1, 2 రెస్పాండెంట్లకు అప్పీలునోటీసు:-

నెల్లూరు డిస్ట్రిక్టు ము॥ కోర్టువారు O. S. నె 594/53 రును 30—11—54 తేదిన చేసిన తీర్పుమీద అప్పిల్యాంటు ఈ కోర్టులోఅప్పీలు దాఖలు చేసినందుకు నోటీసునిమిత్తం 28.4.56 తేదికి వాయిదా వేయబడియున్నది.

—టి. వి. సుబ్రహ్మణ్యం, అప్పిల్యాంటు అడ్వొకేటు.

### బాపట్ల అడిషనల్ డి॥ ము॥ కోర్టులో
S. C. No. 64 of 1956.

అక్కల సుబ్బారెడ్డి —వాది.

అబ్దుల రహిమాన్ —ప్రతివాది.

వాది ప్రతివాదిపైన రూ. 115—5—0 లకు ప్రామిసరీనోటుమీదబెట్టి దావా దాఖలు చేయగా ప్రతివాదికి నోటీసునిమిత్తం 26—4—56 తేదికి వాయిదా వేసినారు. గనుక ఆరోజున పగలు 10 గం॥కు ఆక్షేపణలున్న తెల్పుకోవలెను.

—కొక్కు సూర్యనారాయణరావు, వాదిఅడ్వొకేటు - బాపట్ల.



# జమీన్ రైతు

20—4—56 తేది శుక్రవారం
శ్రీ దుర్ముఖి చైత్ర శుద్ధ దశమి


## కొమిన్‌ఫారం రద్దు

**కమ్యూనిస్టుల అంతర్జాతీయసంస్థ కొమిన్‌ఫారమ్ రద్దు చేయబడడం ముదావహమైనవిషయం.**

కమ్యూనిస్టు అంతర్జాతీయసంస్థ (కొమింటర్న్) 1943 లో రద్దయిన తర్వాత, కొమిన్‌ఫారమ్ 1947 అక్టోబరు 5 తేదీన స్థాపించబడింది. సోవియట్ రష్యా, జెకోస్లోవేకియా, హంగరీ, పోలెండు, యుగోస్లావియా, బల్గేరియా, రుమేనియా, ఫ్రాన్సు, ఇటలీదేశాల కమ్యూనిస్టుపార్టీలకు ఇందులో సభ్యత్వంవుంది. కొమిన్ ఫారమ్ పేరుకు యూరప్ కమ్యూనిస్టుపార్టీల సమాచార సంస్థఅనేగాని, అది వాస్తవంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థగా వెలసింది. యూరపుదేశాలేగాక ఖండాంతరాలలోని అనేకదేశాల కమ్యూనిస్టుపార్టీలు కొమిన్‌ఫారమ్‌నుండి ఆదేశాలు, సలహాలుపొంది తమ తమ కార్యవిధానాలను కార్యక్రమాలను రూపొందించుకుంటుండేవి.

అవిధంగా కొమిన్‌ఫారమ్‌లో ప్రముఖ భాగస్వామియైన రష్యా యితరదేశాల అంతరంగిక విషయాల్లో పరోక్షంగా జోక్యం కలిగించుకోవడం జరుగుతుండేవది. అందుకు ప్రత్యక్ష నిదర్శనం యుగోస్లావియా వ్యవహారం. 1948 జూన్ నెలలో యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీలో జాతీయవాదం ప్రబలిందని, స్వతంత్ర ప్రతిపత్తిని కోరుతున్నదని కమ్యూనిస్టు పితృదేశమైన సోవియట్ రష్యానాయకత్వాన్ని సర్వేసర్వత్రా శిరసావహించటం లేదని నేరారోపణచేయబడి, కొమిన్‌ఫారమ్ నుండి యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ బహిష్కరించబడింది. స్టాలిన్ యుగాంతంవరకు మాస్కో- బెల్గ్రేడ్‌లమధ్య సాగిన వైరానికి ఆదేనాంది.

1953 లో స్టాలిన్ మరణించిన తర్వాత యుగోస్లావియాపట్ల మాస్కో-దృష్టి మారింది. బెల్గ్రేడ్‌తో తిరిగి పూర్వ సంబంధాలను నెలకొల్పడానికి సోవియట్ నాయకులు కృషి చేశారు. ఆనాటినుండి కొమిన్‌ఫారమ్ ప్రత్యేకత, ప్రాధాన్యం తగ్గిపోయినవి. దాని ఉనికిమాత్రం అనుమానాలకు, రష్యా చిత్తశుద్ధిపట్ల సంశయాలకు కారణంగా వుండింది. కొమిన్‌ఫారమ్‌ను రద్దుచేస్తూ వెలువడిన అధికార ప్రకటనలో, యీ నిర్ణయానికి ఐదు కారణాలను పేర్కొనడం జరిగింది. 1. గడచిన కొలది సంవత్సరాలుగా అంతర్జాతీయ రంగంలో వచ్చిన మార్పులు, 2. సోషలిస్టు ఉద్యమం రష్యా ఎల్లలుదాటి ప్రపంచ వ్యవస్థగా రూపొందడం, 3. ఐరోపా, ఆసియా దేశాలలో శాంతి ప్రదేశం విస్తరించడం, ఆ దేశాలు శాంతి కాముక మిత్రదేశాలుగా వుండటం, 4. పెట్టుబడిదారీ,వలసదేశాలలో కమ్యూనిస్టు పార్టీలు బలవత్తరమైనవిగా రూపొందడం; యుద్ధానికి, అభివృద్ధి నిరోధకత్వానికి వ్యతిరేకంగా, శాంతికోసం, ఆయా దేశాలలో స్వాతంత్ర్యంకోసం ఉత్తేజకరంగా పోరాటం సాగించడం, 5. కార్మికోద్యమాలలో వచ్చే చీలికల సమస్యలు, శాంతి, సోషలిజంకోసం జరిగే పోరాటంలో కార్మికవర్గ ఐక్యతను దృఢపరచుకోవలసిన అవసరం. ఇవి కొమిన్ ఫారమ్ రద్దుకు దారితీసిన కారణాలుగా వివరించబడ్డాయి. ఆప్రకటనలో కమ్యూనిస్టు, కార్మిక వర్గ పార్టీలు ఒకదాని

## నీడలు - జాడలు

విశ్వామిత్ర

భావికార్యక్రమంపై భారత కమ్యూనిస్టులలోవిభేదాలు పొడసూపినట్లు, నిన్నటినుండి పాల్ఘాట్‌లో జరుగుతున్న భారతకమ్యూనిస్టు పార్టీ నాల్గవ కాంగ్రెసులో పార్టీ నాయకత్వంకోసం, పి. సి. జోషి, సుందరయ్య, అజయఘోష్ నాయకత్వాన గల మూడు వర్గాలమధ్య తీవ్రమైన పోటీ జరుగగలదంటు

కొకటి పరస్పరం అభిప్రాయాలను మార్పు చేసుకోవడం, కలసి పనిచేయడానికి ప్రయత్నించడం, సమాలోచనలు జరపడం యధాప్రకారం సాగించుకోవచ్చునని చెప్పబడింది. రద్దుకు కారణాలేవైనప్పటికీ, ఈ కపటి అంశమే తిరుగా అనుమానాలకు దారితీస్తున్నది. 1947 లో కొమిన్‌ఫారమ్ స్థాపనకు చాలా ముందుకూడా కమ్యూనిస్టు పార్టీలకు మాస్కో ఆదేశాలు పంపుతూ వున్నది. ఆ దృష్ట్యా కొమిన్‌ఫారమ్ రద్దు ఎంతవరకు ప్రయోజనకారి అనేది చెప్పడం సాధ్యం కాదు. ఇంతకు పూర్వం కొమింటర్న్‌ను రద్దుచేయలేదా? కొమిన్‌ఫారమ్ రద్దుకూడా యిప్పుడూ అంతే. అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థలను ఏర్పరచడం, రద్దుచేయడం సోవియట్ రష్యాకెప్పుడూ పరిపాటే. ఈరద్దు రష్యా స్వప్రయోజనం నిమిత్తం చేయబడినదే కాని సుహృద్భావంతో చేసిందికాదు, ఇది కేవలం ఎత్తుగడలమార్పే. కాని ప్రధాన ఉద్దేశ్యాలలో ముఖ్యమార్పు అని భ్రమిస్తే మరొక షాక్ తినక తప్పదు అన్నవాదం కూడ లేకపోలేదు. ఈవాదం ఎంతవరకు సమంజసమో, భావిలో రష్యా ప్రవర్తనే నిర్ణయించవలసి యుంటుంది.

కొమిన్‌ఫారమ్ రద్దు కొంతవరకు ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని మార్చవచ్చు. కమ్యూనిస్టేతర అభిప్రాయానికి యీరద్దు కొంతలోందుబాటుగా పరిణమింపజేయుటకు దోహద మివ్వవచ్చు. కొమిన్‌ఫారమ్ స్టాలిన్ యుగ అవశేషాల్లో నొకటి. దాని రద్దుతో స్టాలినిజం ప్రభావం కమ్యూనిస్టుల ఆలోచనలలో మార్పు లేవచ్చు.

కొమిన్‌ఫారమ్ రద్దు, సోవియట్ విధానంలో మార్పువచ్చిందనటానికి గొప్పపరీక్ష కాగలదని యిప్పటివరకు వాఖ్యానిస్తుండిన అమెరికన్ అధికారవర్గాలు, దానినిప్పుడు "నాటకరాయి అభినయం"గా వర్ణించడం సముచితం కాజాలదేమో!

అంతేకాక, ఆశియాలో తటస్థ రాజ్యాలను తమవైపు ఆకర్షించుటకు, ఇండియా ప్రధాని నెహ్రూను సంతృప్తిపరచుటకు పన్నిన ఎత్తుగడయే కొమిన్‌ఫారమ్ రద్దుఅనే వాదనకూడ లేకపోలేదు. (తమరష్యా యాత్రసందర్భంలో కొమిన్‌ఫారమ్‌ను రద్దుచేయుమని నెహ్రూ రష్యానాయకులను కోరియుండటం యీసందర్భంలో గమనార్హం.)

ఎవ్వరేమన్నా, కొమిన్‌ఫారమ్‌రద్దు సాహసోపేత చర్యయనక తప్పదు. ఇటీవల సోవియట్ రష్యాలో కలిగిన పరిణామాల స్వభావానికి కొమిన్‌ఫారమ్‌రద్దు, అంతర్జాతీయ ఉద్రిక్తతను తొలగించుటకు యీ చర్య తోడ్పడగలదనే మావిశ్వాసం. ప్రస్తుత ప్రపంచ పరిస్థితిలో కొమిన్‌ఫారమ్ రద్దు అత్యంత రాజకీయ ప్రాధాన్యతగల సంఘటనయనుటలో ఎట్టిసందేహంలేదు.

—

న్నారు అభిజ్ఞవర్గాలు.

భావికార్యక్రమంలో, పాలసీవిషయమై కమ్యూనిస్టునాయకులలో విభేదాలు కలవని యింతకుపూర్వమే జమీన్ రైతు పాఠకులకు ముందుగా తెలియచేసింది కూడా.

నెహ్రూప్రభుత్వం జాతీయ అంతర్జాతీయ విధానాలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళికపట్ల పార్టీవైఖరి; భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం లభించిందా? లేదా? దేశంలో ఇప్పుడు విప్లవం ఏ దశలోవుంది? దానిని ముందుకు గొంపోవుటకు అనుసరించదగు ఎత్తుగడ లేమిటి? అనే విషయాలపై భారత కమ్యూనిస్టులలో అభిప్రాయ భేదాలున్నట్లు, జోషి, సుందరయ్య, అజయఘోష్ వాదనలు వివరించేస్తున్నవి.

1953లో మధురలో జరిగిన మూడవ భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలో నెహ్రూ ప్రభుత్వాన్ని సామ్రాజ్యవాదులతో చేతులు కలిపే ప్రభుత్వంగా, భారతదేశాన్ని అర్ధవలస దేశంగా చిత్రిస్తూ, నెహ్రూప్రభుత్వాన్ని తొలగించి దానిస్థానంలో ప్రజాతంత్ర ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నెలకొల్పుటకు తీవ్రంగా పోరాటం సాగించాలని తీర్మానించారు. ఆ తీర్మానం ప్రాతిపదికగా కమ్యూనిస్టుల కార్యవిధానం ఈ మూడేండ్లుగా అమలుజరిగింది. దానిఫలితాలు వారికేగాక, ఇతరులకుకూడ తెలిసినవే. కమ్యూనిస్టు విధానం పరాజయం చెందింది. అంతేగాదు గత ఏడాది ఆంధ్రలో జరిగిన ఎన్నికల ఫలితాలు పరికిస్తే ఇండియన్ కమ్యూనిజానికి భవితవ్యం లేదు అనిపించింది.

కాని మన కమ్యూనిస్టుసోదరులు అనుభవాలనుండి గుణపాఠాలు నేర్చుకొనే రకం గాదు. వాస్తవ పరిస్థితుల కెప్పుడూ వారు దూరంగా వుంటున్నారు. కాబట్టే వారు ప్రజలకు దూరమై పోతున్నారు. కామ్రేడ్ సుందరయ్య వాదనచూస్తే కమ్యూనిస్టు సోదరులింకా అవాస్తవిక ప్రపంచాన్నుండి బయటపడినట్లు కనుపించదు.

ఇండియాకు నిజానికి రాజకీయ స్వాతంత్రం లేదట! స్వాతంత్ర్యంకోసం పోరాటం జరిపాలట! నెహ్రూ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీలేదట! భారత భూర్జువా వర్గం మొత్తంగా సామ్రాజ్య వాదులతో చేతులు కలుపుతున్నదట! ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సుత్త వ్యాపారస్తుల ప్రణాళికట! ప్రజల ప్రణాళిక కాదట! కావున నెహ్రూ ప్రభుత్వాన్ని దించివేసి, సోషలిస్టులు, ప్రజా సోషలిస్టులు అభ్యుదయ కాంగ్రెస్ వాదులతో పీపుల్స్ డెమొక్రాటిక్ గవర్నమెంటును స్థాపించాలట! ఇది కామ్రేడ్ సుందరయ్య వాదం. సీరివాదానికి ఆంధ్ర కమ్యూనిస్టులలో అధికసంఖ్యాకుల మద్దతు వున్నట్లుంది. నైజా ప్రధాని అన్నట్లు నాటు కమ్యూనిస్టులు కూపస్థ మండూకాలుగానే వుంటున్నారు కాని వాస్తవిక ప్రపంచాన్ని చూడటంలేదు. కనీసం తమ పితృదేవతలైన సోవియట్ నాయకులను అనుసరించినట్లు కూడా లేదు.

"ప్రవదా" పత్రిక, బుల్గానిన్, కృశ్చేవ్, తదితర కమ్యూనిస్టు ఆరాధ్యదేవతలు ఇండియాను సర్వతంత్ర స్వతంత్ర రాజ్యంగాను, నెహ్రూ నాయకత్వాన నేడు కొనసాగు

—కొరకు 12 పేజీలో.

# పల్లెటూళ్లు

## కమ్యూనిస్టుల వింత తొలగింపులు

కమ్యూనిస్టుపార్టీనుండి తమకుతామై వైదొలగిన తర్వాత, వారిని పార్టీనుండి తొలగించామంటూ, పార్టీ చేసే ప్రకటనలు వింతగా, నవ్వుపుట్టించేవిగా వుంటుంటాయి.

కోవూరు తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తలలో ప్రముఖుడైన కొల్లుకుదురు వెంకురెడ్డి రాజీనామా యిచ్చిన రెండు వారాలకు, అతనిని పార్టీనుండి తొలగించామంటూ - తాలూకా కమిటీ తరఫున గునుపాటి రామచంద్రారెడ్డిగారు ఒక ప్రకటన పంపారు.

"పార్టీఅంతా భూస్వాముల, పెట్టుబడిదారుల ఏజంటుగా తయారై వారినుండి లాభాలు పొందుతున్న దనేంతవరకువెళ్ళి - జమీన్ రైతు పత్రికలో ప్రకటన యివ్వడం ద్వారా తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్న కొల్లుకుదురు వెంకురెడ్డిని పార్టీనుండి తొలగించడమైనది" — అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మనుబోలు 'మేలా' వుత్సవాలు

అంటే దీనినిబట్టి, వెంకురెడ్డి తాను రాజీనామా యిస్తున్నట్లు ప్రకటించినతర్వాతనే - యీతొలగింపు జరిగిందనేది స్పష్టమౌతున్నది. పార్టీవిధానం గిట్టక రాజీనామా యిచ్చిన తర్వాత, పార్టీనుండి తొలగించడమేమిటి? యిది నగుబాట్లుగాలేదా?

వెంకురెడ్డి రాజీనామా ప్రకటన 30.3.56 తేది జమీన్ రైతులో ప్రకటించబడింది. అసలు మాకు ఆప్రకటన అంతకుముందువారం చేరగా స్థలాభావంచే ఆవారం ప్రకటించలేదు. దీనిని బట్టి వెంకురెడ్డి పార్టీతోగిట్టక రాజీనామా యిచ్చాడో, లేక పార్టీకి వ్యతిరేకిఅయినందున పార్టీ అతనిని తొలగించిందో పాఠకులే వూహించుకోవచ్చు.

ఇంకోవిశేషం:- మార్చి 30 తేది మావద్దకు దామరమడుగుకుచెందిన ఒక కమ్యూనిస్టుపార్టీ యువకుడువచ్చి, వెంకురెడ్డిమన్య — తమమధ్య యేవో రాయబారాలు సాగుతున్నాయని.

## వార్షికోత్సవాలు-ఇతర వార్తలు

కాబట్టి అతని ప్రకటన వేయవద్దని కోరాడు. అప్పటికే ఆ ప్రకటన ప్రింటయిపోయి వుండినది. వెంకురెడ్డి పార్టీవిచ్ఛిన్నకరుడైతే, పార్టీ వ్యతిరేకులతో వెంకురెడ్డి చేతులు కలిపినపుడు, అతనిని రాజీనామా యివ్వవద్దని, ఆప్రకటన వేయవద్దని కమ్యూనిస్టుపార్టీవారు ప్రాధేయపడడ మెందుకు? విచ్ఛిన్నమైపోతున్న తమపార్టీ బలాన్ని నిలబెట్టుకొనుటకు కమ్యూనిస్టుపార్టీ ఎంత తంటాలుపడుతుందేది తెలియజేయుటకు యీ ఒక్కవిషయం చాలు.

కమ్యూనిస్టుపార్టీ తొలగింపు ప్రకటనల భాండారం పాఠకులకు యిప్పుడు బాగ అర్థమైవుంటుందనుకుంటాము.

* * *

### మనుబోలు 'మేలా' ఉత్సవం

వెంకటాచలం సమాజాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన, మేలా మహోత్సవాలు, 13 తేది బ్రహ్మాండంగా జరిగాయి. ఈ సందర్భంలో గ్రామీణ వస్తుపశుప్రదర్శనాలుగూడా చక్కని ఏర్పాట్లతో విజయవంతంగా జరిగాయి. వీటి ప్రారంభోత్సవం జిల్లాకలెక్టరు శ్రీ మొహిబుల్లా గారిచే జరుపబడింది. సభకు శాసనసభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ప్రదర్శనశాలలో ప్రభుత్వంలోని అన్నిశాఖలు తమతమ స్టాల్సు పెట్టి విజయవంతం చేశాయి. వెంకటాచలం బ్లాకులోని వివిధ అభివృద్ధిపనులను సూచించే అంశాలు ప్రదర్శింపబడినవి. పశుప్రదర్శనశాలలో 200 పశువులు ప్రదర్శింపబడినవి. పదివేలమంది రైతులు యీ ప్రదర్శనాలను తిలకించారు. సాయంకాలంజరిగిన బహిరంగసభలో ప్రథమ ప్రణాళిక సాధించిన విజయాలు, ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలను గూర్చి వుపన్యాసాలు సాగినవి.

ఆటలపోటీలు - వైజ్ఞానిక పోటీలు - ఎంబ్రాయిడరీ - అల్లిక - కోలాటం - పురాణపఠనం మున్నగు పోటీలు జరిగినవి. గూడూరు సబ్ కలెక్టరు శ్రీ సేత్ గారు బహుమతులు పంచారు. ఈ సభకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు. రేడియోఅక్కయ్య, అన్నయ్య - శ్రీమతి కామేశ్వరమ్మ, రాఘవరావు-గారలు బాలానందంద్వారా ప్రేక్షకులకు బ్రహ్మానందాన్ని చేకూర్చారు.

మొత్తానికి యీ మహోత్సవాలు గ్రామీణులలో మంచి చైతన్యాన్ని కల్గించినవి. ఇంత చక్కగా మేళోత్సవాలు ఏర్పాటుచేసిన బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరు శ్రీ నాగభూషణరావు, తదితర వుద్యోగబృందం అభినందనీయులు —ఎ. వి.

* * *

### కందుకూరు ఎన్నిక

పోటీలేకుండా ఎన్నికైన 7 మందిగాక, 6 తేది జరిగిన ఎన్నికలలో, ఆరు స్థానాలకు తీవ్రంగా పోటీజరిగి యీ దిగువవారు ఎన్నికయ్యారు. (1) వివి కుమారస్వామి, (2) దివి పిచ్చయ్యచౌదరి (3) కల్లూరు కొండయ్య (4) పిన్నంరాజు నరసింహారావు (5) షేక్ జాఫర్ బాషా (6) ముప్పరాల కోటీశ్వరరావు. ఈదఫాకూడా దివి వారికే మెజారిటీ లభించింది. 29—4—56 తేదినుండి క్రొత్తబోర్డు అధికారానికొస్తుంది. ఈలోగా అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందట.

ఏమైనా బాధ్యతగల పదవులలోవుండే కాంగ్రెసు వారు లు కమ్యూనిస్టులకు పని చేయడం వారికి గాని, సంస్థకు గాని గౌరవప్రదం కాదని మా అభిప్రాయం. దివివారు గిట్టకుంటే ఎన్నికలతో ప్రమేయం పెట్టుకోకుండా దూరంగా వుండవచ్చుగదా! ఇకముందైనా

—తరువాయి 8 పేజీలో



దిగువనున్న మైదానాలలోకంటే కాశ్మీరంలో వసంత ఋతుశోభ విలక్షణమైనది, ఎంతో మనోహరమైనది. పర్వతాలు, సరోవరాలు, పొలాలు, మార్గాలన్నీలో సువర్ణకాంతిమయమై దగద్ధగాయమానంగా ఎంతో రామణీయకంతో ప్రకాశిస్తూ వుంటాయి. నగీ సరస్సు ప్రక్కన పద్మాలతోనిండివున్న ఒక చక్కని కాసారాన్ని పైచిత్రంలోచూడవచ్చు.



పూలతో వికసిస్తున్న పార్కుదృశ్యం - నిశాత్ బాగ్



ప్రాతఃకాలంలో శ్రీనగర్ లో ఝీలమునది.



ఆగ్రాకోటను దర్శిస్తున్న పోలెండు వైజ్ఞానిక రాయబారవర్గం, ఈ చిత్రంలో కనబడే భవనం పెర్ల్ మసీదు.

# నెల్లూరు నలుమూలల్లో

విమర్శకుడు

## మంత్రి శ్రీ సంజీవిరెడ్డిగారు

## అమ్మకంపన్ను విచారణ సంఘం

ఈ సంఘంవారు 11 తేది ఉదయం నుండి విచారణ జరిపారు. కమిటీ అధ్యక్షులు శ్రీ పట్టాభిరామారావుగారు, సభ్యులు — వి. సి. రెడ్డి, ముండరయ్య, అప్పారావు, ... కమిటీ కార్యదర్శి ... విచారణ సాగించిరి.

## కండ్లేరు రేవు

# కండ్లేరు రేవు నిర్మాణానికి మూడు లక్షలు

## మా చందాదార్లకు

12-4-56 తేది వెలువడిన జమీన్‌రైతు ఉగాది ప్రత్యేక సంచిక ప్రతియొక్క చందాదారుకు పంపినాము. కావున చేరనిచో కోరేది. 13-4-1956 తేది మాయాలుపత్రిక పంపలేదు.

—మేనేజరు, జమీన్‌రైతు.

## సైదాపురం పంచాయతీ 'స్టే'

## అధికారవర్గం

## అద్భుత నేత్రచికిత్సకుడు డాక్టరు మోడీగారి కార్యక్రమం

నేత్రచికిత్స కేంద్రం రాజాగారి కాలేజిలో ఏర్పాటు చేయబడింది. డాక్టరు మోడీగారు 30-4-56 తేది నుండి 12-6-56 వరకు వుంటారు. రోగులందరు 30 తేది ఉదయానికే నెల్లూరులో వుండవలెను. ... ఈ శిబిరానికి 2500మంది పేర్లు రిజిస్టరు చేసుకొన్నారు. ... "డాక్టర్ మోడీ నేత్రచికిత్సా కేంద్రం" రాజాగారి కాలేజి, నెల్లూరు అని వ్రాయవచ్చును.

## విరాళాలు

# నెల్లూరులో అమ్మకంపన్ను విచారణ సంఘం

## తిక్కన జయంతి

### మానవల్లికి సన్మానం

నెల్లూరు వర్ధమాన సమాజంవారి ఆధ్వర్యాన 29-4-56 తేది సా॥ 5-0 గం॥కు ... తిక్కన జయంతి మహోత్సవం జరుగును.

## మున్సిపల్ ఎన్నికలు

## అవీ - ఇవీ

### జరిగినవి

## శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం నెల్లూరు.

విరాళములు

శ్రీ దొడ్ల పట్టాభిరామిరెడ్డిగారు తన కుమార్తె వివాహసందర్భమున రు 116 లు,

శెట్టి రుక్మిణమ్మగారు రు 116

## బజారు ధరలు

### ఇనుము

| | | |
|---|---|---|
| ... పుట్టి 1.కి | | 300-0-0 |
| ,, | ,, | 275-0-0 |
| ... 24 | ,, | 200-0-0 |
| ... | | 38-0-0 |
| ... ,, | | 35.12.0 |
| ... | 1.కి | 14-0-0 |
| ... | ,, | 24-0-0 |
| ... ,, | ,, | 19-0-0 |
| ... | 1.కి | 2.12.0 |
| ... | ,, | 0-8-0 |
| ... | 1.కి | 0-14-0 |
| ... | ,, | 2-4-0 |

### వెండి బంగారం

| | |
|---|---|
| ... | 67-8-0 |
| ... | 66-0-0 |
| ... 1.కి | 1.13.0 |

### స్వర్గీయ సిద్దవరపు నారాయణరెడ్డిగారు



నెల్లూరు తాలూకా మాచర్లవారి పాళెం వాస్తవ్యులు, నెల్లూరు కాపుర స్థులు నారాయణరెడ్డిగారు గత 22 తేది మరణించిరి.

వీరి పేరుతో సక్కవరప్పాళెంలో సుమారు 15 వేల ఖర్చుతో ఒక స్కూలు కట్టించతలచినారట వారి కుటుంబీకులు. యింకా నెల్లూరులో గూడా ఏదైనా ధర్మంచేయ సంకల్పింకరు.

సిద్దవరపు పిచ్చిరెడ్డి సోదరులు తండ్రిపేరుతో యేం ధర్మంచేస్తారా? అని లోకం యెదురుచూస్తున్నది.

## పిల్లవాడు కనుపడలేదు

## తప్పిపోయినాడు

# 26 పంచాయితీలకు ఎన్నికలు

## పంచాయతీ ఎన్నికలు

## ప్లానింగ్ కమిటీ సమావేశం

# అల్లూరు పంచాయితీ గొడవ

## నన్ను నిర్బంధించి ప్రోనోటు వ్రాసి యివ్వమన్నారు!



సాత్వహిరుద దంపతులు చిరంజీవి ... సౌభాగ్యవతి రత్నమ్మ గార్లను ...

## సైదాపురం పంచాయితీ 'స్టే'

## ద్వితీయ ప్రణాళికోత్సవాలు

## జరగబోవునవి

అన్ని శుభకార్యాలకు
అవసరాలకు

సిల్కు
మిల్లు
చేనేత

అన్ని వస్త్రాలకు
నిలయము

రాయవరపు జగన్నాధం
గ్రీన్ ప్యాలెస్
(ఆంధ్రబ్యాంకు ఎదుట)
ట్రంకురోడ్డు—నెల్లూరు






జవాన్‌మల్ గణేశమల్ & కంపెనీ
నగల వ్యాపారం — నెల్లూరు



పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మామందు అమోఘంగాపనిచేస్తుంది. అనేకమంది మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వారం మందు రూ. 8-12-0 లు.
బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారులు)
నెల్లూరు


IN THE COURT OF THE PRINCIPAL SUBORDINATE JUDGE, GUNTUR.

S. C. No. 468 of 1955.

The Guntur District Coopt Motor Transport Society for Ex-servicemen Ltd., Represented by its Secretary —Plaintiff.

వి. యు. యోగానందం —ప్రతివాది.

నోటీసు:- యీ నెంబరు ప్రతివాదికి దావా నోటీసులు జారీకానందున పబ్లికేషన్ నిమిత్తం 26-4-56 తేదికి వాయిదా వేసి యున్నారు. అందునుగురించి ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు పగలు 10 గంటలకు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—పి. మల్లికార్జునరావు,
వాది అడ్వొకేటు.

## నెల్లూరు సబ్ కోర్టులో

S. C. S. No. 11 of 1956.

ముత్యాల భద్రిమ్మ ... —వాది.
అంబూరు వీరపనాయుడు —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదికి నోటీసు నిమిత్తం 23-4-56 తేదికి వాయిదా వేయబడియున్నం దున ఆదినం పగలు 11 గం॥కు పైకోర్టులో ప్రతివాది హాజరై ఆక్షేపణలున్న తెల్పుకోవలెను.

—కాకాని సుబ్బరామయ్య, వాదిఅడ్వొకేట్.

# అవీ - ఇవీ

'విక్రమ్'

## "కులభేదాలు పోవాలి"

హాన్సీ (బొంబాయి రాజ్యం), ఏప్రెలు 9.

ప్రధానమంత్రి జవాహర్లాలు నెహ్రూ ఈ రోజు ఇక్కడ మాటలాడుచూ మత, కుల భేదాలను మరల పైకితెచ్చి ఆ విషాన్ని వ్యాపింపచేయుటం అన్యాయమని పలికినారు.

కులములు, శాఖలు, హిందూకులపద్ధతి తప్పకుండా పోవాలని చెప్పుతూ నెహ్రూగారు కులభేదాలను విసర్జించుమని, మనకు లభించిన స్వరాజ్యాన్ని అనుభవించవలెనన్న ఈ వెనుకటి చీలికలను చేలికలను విసర్జించుమని ఉద్బోధించేరు.

—ప్రీ ప్రెసుజర్నలు.

## నాయుడు సంఘం

బొంబయి, ఏప్రెలు 9

బొంబయి ఆంధ్ర విద్యాసంఘ విద్యాలయంలో నిన్న అఖిలభారత నాయుడు సంఘము సమావేశమైంది. శ్రీ పి. గోవింద కృష్ణయ్యగారు (బర్మషెల్ కంపెనీ ఆఫీసరు) ఆసభకు అధ్యక్షత వహించినారు.

శ్రీ కూర్మా రాజగోపాలస్వామి గారు (సంయుక్త సిమెంటు కంపెనీలో ఆఫీసరూ, కీ. శే. కూర్మా వెంకటరెడ్డినాయుడుగారి రెండవకుమారులు) రాగల సంవత్సరానికి ఈ సంఘాధ్యక్షులుగనూ, పి. గోవిందకృష్ణయ్య ఉపాధ్యక్షులుగనూ ఎన్నుకోబడి నారు.

—ప్రీ ప్రెసుజర్నలు, బొంబాయి.

## వరకట్నం

బొంబాయి, ఏప్రెలు 9.

వివాహాలలో డౌరి (కట్నము) ముఖ్యముగ వరునికిచ్చేది) పుచ్చుకొనేవారిని ఇచ్చేవారిని శిక్షించవలెనని సూచిస్తూ గత శాసనసభ (అసెంబ్లీ)లో శ్రీమతి లీలావతి బ్యాంకరుగారు ప్రవేశపెట్టిన బిల్లు (అనధికార) నేడు మరల చర్చకు తీసుకోబడినది. పంద్రెండుమంది సభ్యులు చర్చలలో పాల్గొన్నారు.

శ్రీమతి లీలావతిగారు మాట్లాడుచూ బాలికలను కొందరు విక్రయానికివచ్చే వస్తువులకన్న అన్యాయంగా చూస్తున్నారని చెప్పుతూ, ఈలాటి బిల్లు ఆంధ్రరాజ్య అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన రోజులలో ఆ ప్రదేశ గవర్నరు చందూలాల్ త్రివేదిగారు ఆ బిల్లులోని యంశాలను ప్రశంసించినారని, డౌరివల్ల అనేక కుటుంబాలు ఋణాలపాలైనవనీ చెప్పినారని ఆమె నివేదించిరి.

స్త్రీ పురుషులకు భేదాలను ఆపాదించే డౌరిపద్ధతిని నిర్మూలం చేయాలని శ్రీమతి ఇందుబెన్ దేశాయిగారు నుడివిరి.

—టైమ్సుఆఫ్ ఇండియా

## పల్లెటూళ్లు

(5 పేజీ తరువాయి)

మీరు యిలాంటి పొరపాట్లు చేయకుందురుగాక.

—హితైషి.

* * *

## వెంకటగిరి పంచాయితీ

లోగడ పోటీలేకుండా ఎన్నుకోబడిన 8 మంది, ఎన్నికైనాడు వోడించుకున్న ముగ్గురుపోను, తక్కిన నాలుగుస్థానాలకు వీరు ఎన్నికైనారు. (1) శాయి శ్రీనివాసులు నాయుడు (2) బొక్కిసం రామయ్య (3) నల్రా మీనయ్య (4) జె. రాజగోపాలరావు గారలు. ఓడిపోయినవారిలో ముఖ్యులు కమ్యూనిస్టు పార్టీ ప్రముఖుడు శ్రీరం రామనాథంగారు. అధ్యక్ష స్థానానికి నాలుగు పేర్లు వినిపిస్తున్నవి. అందులో ఆయిరామయ్యనాయుడు, రాజబంధువు రాజగోపాలరావు గారలు ప్రచార రంగంలో దిగారుకూడా.

పంచాయితీకి ఎన్నికైన పదిహేనుమంది పేర్లు - శాయి శ్రీనివాసులు నాయుడు, గొరాబత్తిన నాగయ్య, గొరాబత్తిని చినవీరయ్య, గుత్తి బొజ్జయ్య, హరిదాసు శ్రీనివాసరావు, అట్ల వెంకటసుబ్బయ్య, నల్రా మీనయ్య, జె. రాజగోపాలరావు, తిరుమలశెట్టి వెంకటసుబ్బయ్య, పసుపులేటి వెంకటసుబ్బయ్య, పునస్వేరి రామకృష్ణయ్య, చింతపట్ల జయరామయ్య, మలవతు వెంకటరత్నం, అనుపల్లి తులశయ్య, షేక్ అబ్దుల్ ఖాదర్ గారలు.

—మా. వి.

* * *

## వార్షికోత్సవాలు

వింజమూరు:- హైస్కూలు ఐదవ వార్షికోత్సవం, నెల్లూరు ట్రెయినింగు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ టి. యస్. వెంకటనాధాచారిగారి అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఆత్మకూరు హెడ్మాష్టరు శ్రీ పి. చెన్నారాయుడు గారు ఆంధ్రుల యాన్నత్యాన్నిగూర్చి గంభీరంగా వుపన్యసించారు. హెడ్మాష్టరు శ్రీ సుందరేశన్ గారి వందనసమర్పణం తర్వాత నాటికలు, కుమారి వసుంధర నృత్యం నేత్రానందంగా జరిగినవి.

—డి. నారాయణయ్య

* * *

కావలి:- సంస్కృత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం, 15 తేది, కావలి కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ పెద్దాడ రామస్వామి గారి అధ్యక్షతన జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మాధవపెద్ది నాగేశ్వరరావుగారు విద్యార్థులకు యోగ్యతాపత్రాలను, బహుమతులను పంచారు. శ్రీ కేసరి సుందరరామశర్మ గారు పాఠశాల రెండు సంవత్సరాలకృషిని వివరించి, సహాయాన్నర్థించారు. వైజ్ఞానిక ప్రదర్శనలతో కార్యక్రమం ముగిసింది.

—ఓ. వి.

* * *

వింగరాయకొండ:- ఆయితా రామయ్య శెట్టిహైస్కూలు సప్తమ వార్షికోత్సవం 14 తేది జరిగింది. జిల్లాబోర్డు పి. ఏ. శ్రీ ఆదినారాయణరెడ్డిగారు అధ్యక్షతవహించారు. హెడ్మాష్టరుగారు ప్రాచీన- ఆధునికవిద్యావిధానాలనుగూర్చి వుపన్యసించారు. స్కూలు కమిటీ కార్యదర్శి డాక్టరు ఏ. వి. శేషయ్యగారు భవనాలను పూర్తి చేయుటకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్నికోరారు. అధ్యక్షులు బహుమతులు పంచిరి.

—కె. సత్యనారాయణ

* * *

పొదిలి:- హైస్కూలు అష్టమ వార్షికోత్సవం న్యాయవాది డాక్టర్ యల్లంరాజు సుందరరావుగారి అధ్యక్షతన జరిగింది. విద్యావిధానాన్నిగూర్చి, విద్యార్థుల బాధ్యతలనుగూర్చి అధ్యక్షులు వుపన్యసించారు. బొబ్బిలి నాటకప్రదర్శనం, బహుమతుల ప్రదానం, రాధాకృష్ణశర్మగారి వందన సమర్పణం జరిగినవి.

—ఓ. వి.

* * *

గూడూరు:- శ్రీ మహాత్మాజీ ఆదివాసి హాస్టలు ఆవరణంలో శ్రీల గృహపరిశ్రమల సహకార సంఘ 17 వ వార్షికోత్సవం కలెక్టరు శ్రీ సేన్ గారి అధ్యక్షతన 17 తేది జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సంఘ సభ్యులచే తయారుచేయబడిన వస్తువులప్రదర్శనం అందరిప్రశంసల నందుకున్నది. శ్రీమతి భువనగిరి జానకమ్మగారు ప్రార్థనోత్సవం గావించారు. సంఘ కార్యదర్శిని శ్రీమతి పి. జానకమ్మగారు నివేదిక చదివారు. అధ్యక్షులు సేన్ గారు వచ్చిరాని తెలుగులో చక్కగా వుపన్యసించారు. తర్వాత యస్. యం. జి. హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి అగ్నేస్ అలెగ్జాండరుగారు గృహపరిశ్రమల ఆవశ్యకతనుగూర్చి మాట్లాడారు. ఇస్కూరాజాదేవిగారు ముచ్చటిస్తూ, నక్కా రంగనాయకమ్మగారి సేవను కొనియాడారు. ఈసహకార సంఘంలో పెక్కుమంది సభ్యులుగా చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రంగనాయకమ్మ - సీతారామమ్మ గారల తరంగగానం; రాజ్యలక్ష్మిగారి వీణ; కుమారి జానకి - జయలక్ష్మిగారల అష్టపదీగీతాభినయ నృత్యం, సుధారాణి, ప్రియదర్శికల వినోద నృత్యం; స్వర్ణలత భావప్రదర్శనం - ప్రేక్షకుల హృదయాలను రంజింపజేసినవి.

గూడూరు వైస్‌ఛేర్మన్ శ్రీ పూడి వీరరాఘవయ్యగారు బహుమతులు పంచారు. శ్రీమతి రంగనాయకమ్మగారి వందనసమర్పణంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

—ఓ. వి.

* * *

గూడూరు హరిజన హాస్టల్:- గవర్నమెంటు హరిజన హాస్టలు వార్షికోత్సవం 15 తేది శ్రీ సేన్ గారి అధ్యక్షతన జరిగింది. వార్డెన్ సర్వేపల్లి నారాయణరావుగారు స్వాగతం పలికారు. విద్యార్థులు క్రమశిక్షణ, శీలం, సత్ప్రవర్తన అలవరచుకోవాలని వుద్బోధించారు. వైస్ ఛేర్మన్ శ్రీ వీరరాఘవయ్య గారు మహాత్మగాంధి, నెహ్రూగార్ల చిత్రపటాలను ఆవిష్కరించారు. హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ యజ్ఞనారాయణయ్యగారు వుపన్యసించారు. బహుమతుల పంపకం జరిగింది.

—ఓ. వి.

* * *

గండవరం:- హైస్కూలు వార్షికోత్సవం శ్రీ శ్రీకంఠం కృష్ణరావుగారి అధ్వర్యాన అతి వైభవంగా జరిగింది. సాహిత్యరత్న శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారు తన సహజ మృదు మధుర కంఠంతో బాలుర తమ శీలము వృద్ధిపరచుకొనుటకై రామాయణ గాథ నుండి అనేక వుపమానములను వివరపరచిరి. అధ్యక్షులు బాలురకు అనేక నీతిమార్గములను రసవంతముగా బోధించిరి. నాట్యప్రదర్శనాలు అనంతరం ప్రధానోపాధ్యాయుడు శ్రీ మద్దాలి కృష్ణయ్యగారు వందనసమర్పణంచేశారు.

* * *

## జనమడుగు దాతృత్వం

అడిగినా మెులేదో, యపరంజలంగారు
జోగిరెడ్డికొడుకు త్యాగమూర్తి
స్కూలుబల్లలకును మేలైన చేరెడు
చెక్కలిచ్చె, యెన్నొలెక్కబెట్ల.
చదువులేదు, చేలసంపన్ను డాకాదు
లక్కమైరు వాడిమిక్కుటెల్ల
పదులు పండలిపిరి పాతేసిపోతారు
రాఘవరెడ్డి వానిరక మె చేశ.

—శివారెడ్డి.

* * *

## లేబూరు ఉగాది సభ

స్థానిక పాఠశాల ఆవరణంలో, వుపాధ్యాయుల సహకారంతో, యువజన కాంగ్రెస్ ఆర్గనైజరు శ్రీ చిరతానూరు సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన ఉగాదిరోజు సభ జరిగింది. శ్రీ ఏ. వెంకటనారాయణగారు జాతీయ విప్లవ పథకాన్నిగూర్చి వుపన్యసించిరి. కామయ్యగారు ఉగాదినిగూర్చి ముచ్చటించిరి. హెడ్మాష్టరు అబ్రహాంగారు వందన సమర్పణం గావించిరి.

—ఓ. వి.

# ప్రపంచ సుడిగుండం

## బాగ్దాద్ సమావేశం

టెహరాన్‌లో సమావేశమైన బాగ్దాద్ సంధి రాజ్యాల సభలో కాశ్మీర్ సమస్యను గురించి పాకిస్తాన్ ప్రధాని ప్రస్తావించగలడని ముందుగా అనుకున్నప్పటికీ, ఆయన కాశ్మీర్ ప్రసక్తిని తేకపోవడం ఆశ్చర్యకరంగావుంది. దీనికి కారణం, లోగడ ఆగ్నేయ ఆసియా రక్షణసంస్థ కరాచీ సమావేశంలో కాశ్మీర్‌ను గురించిచేసిన తీర్మానాలపై వెలువడిన విమర్శలతర్వాత కామన్ వెల్తు రాజ్యాలకుకొంత వివేకోదయం కలిగియుండవచ్చు. బ్రిటన్ సలహామేరకు పాకిస్తాన్ తన ప్రయత్నాన్ని విరమించిందేకాని తనదుర్బుద్ధిని మానలేదనే చెప్పాలి. టెహరాన్ సమావేశంలోపాల్గొన్న రాజ్యాల ప్రతినిధుల ప్రసంగధోరణిని పరిశీలిస్తే ఇరాక్, ఇరాన్ రాజ్యాలు బాగ్దాద్ ఒడంబడిక ద్వారా ఆర్థిక సహాయాన్ని కోరుతున్నారని స్పష్టమైంది. కాని బ్రిటన్ అమెరికాలు సైనిక వ్యవస్థకే ప్రాధాన్యమిస్తున్నాయి. పశ్చిమ ఆసియా రంగంలో సోవియట్ రష్యా ప్రాబల్యాన్ని అరికట్టడం వరకైతే బాగ్దాద్ ఒడంబడికవల్ల ప్రమాదంలేదు. కాని ఆ ప్రాంతంలో లభ్యమయ్యే పెట్రోలును యితరుల చేతుల్లో పడకుండా దక్కించుకోవడం బ్రిటన్ అమెరికాల ప్రయోజన మైనప్పుడు, పశ్చిమ ఆసియా రాజ్యాలపై సన్నగిల్లిపోతున్న తన ప్రాబల్యాన్ని బాగ్దాద్ రక్షణ వ్యవస్థ ద్వారా పునరుద్ధరించుకోడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నప్పుడు, బాగ్దాద్ ఒడంబడిక అనర్థకాలకు దారితీస్తున్నది. దీనివల్ల అరబ్ రాజ్యాల ఐక్యత భగ్నమైంది. ఇండియా, ఈజిప్టు వగైరా దేశాలను ప్రచ్ఛన్న యుద్ధంలోనికి బలవంతంగా లాగుతున్నది. ప్రాంతీయ రక్షణ వ్యవస్థలు సామైక్యతను పెంపొందించకపోగా, చీలికలు కల్పించి దేశాలను బలహీన పరచినవని అమెరికా మాజీ విదేశాంగమంత్రి డీన్ అచిసన్ చేసిన హెచ్చరిక బ్రిటన్ అమెరికాలకు వివేకోదయం కలిగించుగాక! అనర్థదాయకమైన సైనిక ఒడంబడికలను అగ్రరాజ్యాలు విరమించడం ఎంతేని అవసరం.

## సిలోన్ ఎన్నికలు

ఇటీవల సిలోన్‌లో జరిగిన ఎన్నికలు ప్రపంచ దృష్టిని ఆకర్షించ గలిగిన వనుటలో ఎట్టి సందేహంలేదు. దానికి కారణం, ఒకానొక ఎలక్షన్ ప్రసంగంలో ఎన్నికల అనంతరంగూడా తానే ప్రధానినని చెప్పుకొన్న సర్ జాన్ కొటెలవాలా, ఒక్క విద్యాశాఖ మంత్రి యం.డి.బాండారునాయకే మినహా ఆయన మంత్రివర్గ సభ్యులందరు పరాజయం పొందడం, పాలకవర్గ పార్టీయైన యునైటెడ్ నేషనల్ పార్టీకి సంపూర్ణ గ్రహణం పట్టడం అందరినీ దిగ్భ్రమకు గురిజేసింది. సాలమన్ వెస్ట్‌రిడ్జివే దయస్ భండార్ నాయకే, ఆయన ఇటీవల సంఘటితపరచిన మహాజన ఏక్‌సాత్ పెరమున పక్షం ఎన్నికలలో అఖండ విజయం సాధించారు. ఈ పరిణామాన్ని ఎవ్వరూ కలగనలేదనే చెప్పాలి. సింహళానికి అత్యవసరమైన, తగిన ప్రభుత్వమే నెలకొనిందని భండార్ నాయకే ప్రభుత్వంపట్ల సర్వేసర్వత్రా ప్రజాదరణ వుండడం గమనార్హమైన విషయం. మహాజన ఏక్‌సాత్ పెరమున ఐక్య సంఘటనలో పొత్తు కుదరని కొన్ని అతివాద రాజకీయ పక్షాలు భండార్ నాయకే ప్రభుత్వాన్ని ఎంతవరకు ఎంతకాలం బలపరచగలవనేది ప్రశ్నార్థకం, అనుమానాస్పదం. సర్ జాన్ కొటెలవాలా ఘోర పరాజయానికి స్వయంకృతాపరాధంతప్ప వేరుకారణం కనుపించదు. అందుకు ఇతరుల నిందించేదానికంటే సర్ జాన్ తన్నుతానే నిందించుకోవాల్సివుంటుంది. స్వబలంమీదకాక, విదేశీబలంపై ఆధారపడే సర్ జాన్‌కు ఆయనపార్టీకి సంపూర్ణ గ్రహణం కలిగించిన సిలోన్ రాజకీయ పరిణామాలు, తక్కిన ఆసియాదేశాల రాజకీయ నాయకులకు ముఖ్యంగా పాకిస్తాన్ నాయకులకు వివేకోదయం కలిగించుగాక!

భండార్ నాయకే ఇండియాకు మిక్కిలి సన్నిహితుడు. ఇండియా వైదేశిక నీతిని ఆయన హర్షించియున్నాడు. తన దేశీయ అంతరంగిక వ్యవహారాల్లోకూడా అభ్యుదయమార్గాన్నే అనుసరించవచ్చు. కొన్నేండ్లుగా అనేక కష్టనష్టాలకుగురైన సింహళ భారతీయుల భవితవ్యం భండార్ నాయకే చేతుల్లో సురక్షితమనే చెప్పవలసివుంటుంది. భండార్ నాయకే ప్రభుత్వానికి మా శుభాకాంక్షలు. ఆయన ప్రభుత్వానికి భారతీయుల సానుభూతి ఎప్పుడూ వుండగలదు.

# పంచాంగం

## భరణికార్తె

ఏప్రెల్ 26 తేదీ మొదలు మేనెల 10 తేదీవరకు భరణికార్తె.

## ముహూర్తములు

ఏప్రెల్ 25, 27 తేదీలు మంచి ముహూర్తములు.

## ఏప్రెలు తిథులు

| | | | |
|---|---|---|---|
| 21 శని | ఏకాదశి | ఉ 9–56 | గం॥ ను. |
| 22 ఆది | ద్వాదశి | ఉ 8–22 | ,, |
| 23 సోమ | త్రయోదశి | ఉ 7–14 | ,, |
| 24 మంగళ | చతుర్దశి | ఉ 6–37 | ,, |
| 25 బుధ | ◯ పూర్ణిమ | ఉ 6–31 | ,, |
| 26 గురు | కృష్ణపాడ్యమి | ఉ 6–51 | ,, |
| 27 శుక్ర | విదియ | ఉ 7–41 | ,, |

—చిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి


గూడూరులో

## ఖాళీస్థలం అమ్మకమునకు

గూడూరు నరశింగరావుపేటలో హైస్కూలుకు సమీపమున యస్. ఆర్. ఏ. టాకీసు దక్షిణంగావున్న ఖాళీజాగాలు సుమారు 400 అంకణములు మొత్తముగాగాని లేక విడివిడిగాగాని అమ్మకమునకు వున్నవి.

—: వివరములకు :—

పెళ్లకూరు సుందరరామిరెడ్డి,
204, బృందావనం - నెల్లూరు


### నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 28 of 44. E. P. 210 of 55.

కోడూరు వెంకటసుబ్బారెడ్డివగైరా—వాద్లు.
(4) ఇసకా రామయ్యనాయుడు—ప్రతివాద్లు.

వేలంప్రకటన:- యీ నెంబరు 4.వ ప్రతివాది ఇసకా రామయ్యనాయుడుగారి తా॥ రాపూరు తా॥ తూర్పుపూండ్ల గ్రామంలోని (రామసాగరం) నెం 229 రు పట్టా ఖాతా లోకు మెట్ట సర్వే నెం. 141/2-B రు యె 1-40 ట్లు శిస్తు రు. 1-4-0 లు గల స్థిరాస్తిన్ని ఇందులోవుండుకున్న యావత్తు మైకానుదలున్ను, ఫలవృక్షములున్ను 2-7-56 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగముగా యేలము వేయబడును. సర్కారుపాట రూ. 10,000/. లు.

—యం. లక్ష్మణరావు—వాద్లు అడ్వకేటు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. S. 25 of 53. E. P. 91 of 56.

గంగినేని శేషమ్మ ... —వాది.
బెల్లంకొండ శ్రీరాములు —ప్రతివాది.

వాది యీ నెంబర్ను ప్రతివాదిమీద పొందిన డిక్రీనిబట్టి అమలు జరుపుకొనే నిమిత్తము దరఖాస్తు దాఖలు చేసినందుకు ప్రతివాదికి హేతువునోటీసు నిమిత్తము పై కోర్టువారు 6–6–56 తేదికి వాయిదా వేసినారు. కాబట్టి వాయిదారోజు పగలు 10 గం॥కు ప్రతివాది పై కోర్టుకు హాజరై తనకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను.

—రేవూరు వెంకటసుబ్బయ్య—వాదివకీలు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నె 113/51. ఇ. పి. నె 2/56.

ములామూడి ఆదిశేషారెడ్డి —వాది.
(2) జక్కంపూడి అంకపనాయుడు—ప్రతివాది

2.వ ప్రతివాదికి నోటీసు:- సి తాలూకు జప్తు అయిన స్థిరాస్తిని యేలముకు వాది కోరియున్నాడు. సదరు నేలం నోటీసునుగాను 27–4–56 తేదికి వాయిదా వేయబడి వున్నది. నీకుగల ఆక్షేపణలు వాయిదారోజు పగలు 10 గం॥కు హాజరై తెలుపుకోవలెను:

—యం. దశరథరామిరెడ్డి—వాదిప్లీడరు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

I. A. 330 of 56. O. S. 72 of 56.

బిక్కా కోటయ్యవగైరాలు
—పిటీషనర్లు - వాదులు.

(1) గునుపాటి సుబ్బరామిరెడ్డి (2) కుంచా రమణయ్య (3) పులపాటి నరసయ్య (4) పూండ్ల రమణయ్య, పాకిన్ - పాటూరు.
—రెస్పాండెంట్లు - ప్రతివాద్లు.

యీ నెంబరున పిటీషనర్లు (వాద్లు) అందరి తరఫున రిప్రజంటేటివ్ కెపాసిటీలో దావా చేయుటకు పర్మిషన్‌కోరు పిటీషన్ దాఖలు చేసినందుకు (రెస్పాండెంట్లుకు) నోటీసునుగాను 25–4–1956 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదారోజు రెస్పాండెంట్లుకుగల ఆక్షేపణలను వాయిదారోజు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—యం. కృష్ణమూర్తి
పిటీషనర్ల అడ్వకేటు.

## అభిప్రాయం ★ ★ ★

# పరసహావారి 'భలేరాముడు'

భలేరాముడుచిత్రము హిందీ "కిస్మత్" చిత్రానికి తెలుగులో పరిశ్రొత్తకాపీ. దీన్ని నరసూ స్టుడియోవారు మక్కీకిమక్కీ తయారుచేశారు. కిస్మత్ చిత్రం ఆరోజుల్లో ఆబాలగోపాలానికి ఆహ్లాదాన్నిచ్చి ఆమోదాన్ని పొందింది. ఆర్థికంగాఅఖండవిజయాన్ని పొందింది. దీని అడుగుజాడల్లో అక్షరం అటూ ఇటూ లేకుండా వేదాంతం రాఘవయ్య దర్శకత్వంక్రింద తయారైన భలేరాముడు కూడా ఆంధ్రావనికి ఆహ్లాదాన్ని యివ్వటమే కాకుండా ఆర్థికంగా విజయాన్ని అందుకుంటూ వున్నది. వేదాంతం రాఘవయ్య చూచికాపీవ్రాయటం యింకా కొనసాగిస్తూ వున్నాడు. చూచి కాపీ వ్రాయటం దేవదాసుతో ప్రారంభించి ప్రథమ ప్రయత్నంలోనే పర్వాలేదని పదిమంది పొగడ్తలు పొంది; సగర్వంగా 'అనార్కలీ'ని కాపీ కొట్టటంలో విజయుడు కాలేక తటపటాయించుకొని; భలేరాముడుతో 'భలే! భలే!' అనిపించుకున్నాడు. బాగానేవుంది. కానిచూచికాపీలు వ్రాయడం ప్రాథమిక పాఠశాలలో చేయవలసిన పనేగాని-కళారంగంలోనా!

ఏది ఎలాగైనా చిత్రం చాలా సొంపుగా వుంది. జనాకర్షణీయంగా, బహుజనరంజకంగా వుంది. యీ చిత్రాన్నిగూర్చి చాలా ఎక్కువగా పొగడవచ్చు. ఎంత పొగడినా-ఏదన్నీ కేశాన్ని ఏ సంఘటననుగూర్చి వ్రాసినా- ఆ ఘనతంతా 'కిస్మత్'-నిర్మాతలకు, దాని దర్శకులకుపోతూవుంది. భలేరాముడు నిర్మాతలకు దర్శకులకు-నేర్పుగా కాపీ కొట్టిన ఖ్యాతి మాత్రం మిగులుతూ వుంది.

సెట్టింగులు చాలా బాగా వున్నాయి. సంగీతం చెప్పుకోతగ్గంతగా లేదు. ఛాయాగ్రహణంలో ప్రత్యేకత లేదు.

నాగేశ్వరరావు నటన స్థాయిని అందుకోలేకపోయింది. యీ లోపము అతని నటనవల్ల వచ్చిందని కాదనుకుంటాను. 'కిస్మత్'లో అశోక్‌కుమార్ శరీర సౌష్ఠవాన్ని- Cha rect r fitting ను చూచినంతట, ఆ దేహంలో నాగేశ్వరరావు సన్నని శరీరాన్ని చూడటమే- Charector fitting లేకపోవటమే యిందుకు కారణమనుకుంటాను. ఇతని నటనవరకు తీసుకుంటే- విమర్శన మాంగా వుండవలసిందే. ఏ. యస్. ఆర్. మామూలుగానే నటించాడు. రేలంగిహాస్యం మరీ మరీ చెప్పుకోతగ్గదిగావుంది. యితనే యీ చిత్రం ఆర్థికవిజయానికి కారణమని చెప్పవచ్చు. పేకేటి హాస్యం అక్కడక్కడా వెగటుగా వుంది. సావిత్రి తన సహజధోరణిలోవున్నది. గిరిజ, చలంలు కూడా యీ చిత్రంలో నటించారు. పెద్దగాప్రాముఖ్యంలేదు. ఇద్దరి నటనా చెప్పుకోవచ్చు. చిత్రములో నటీనటులు యెక్కడా నటనలో దెబ్బతినకుండా తమ నటనాకౌశల్యాన్ని చూపి చిత్రాన్ని విజయవంతం చేశారు. 'కిస్మత్'ను ఇదివరకు తనివితీరా చూచినవారు కూడా యీ చిత్రాన్ని కొల్లబడి చూస్తున్నారు.

'కిస్మత్'- 'అవారా'- 'భలేరాముడు'- యిలాంటి చిత్రాలు - జేబు దొంగతనాలను గూర్చి బాగా ప్రచారం చేస్తున్నాయి. మన ఆంధ్రదేశంలో జేబు దొంగతనాలు చేసే నిపుణులు అనేకమందివున్నారు - వీరేగాక యితరులుగూడా యిలాంటి చిత్రాలు చూచారంటే జేబుదొంగతనాలకు దిగేందుకు ఉత్సాహపడుతారు. ఎందుకంటే ప్రేక్షకులమీద సినిమాలు అంతప్రభావంతో పనిచేస్తాయి. అందులో ప్రేక్షకుల అభిమాన తార నాగేశ్వరరావులాంటివాడు అలాంటి పనులుచేస్తూ - విజయాన్నిసాధిస్తూ-ఆఖరికి దొంగతనాలమూలంగా నోట్లుబోట్లువేసి బల్నాగా తినుకుంటూ మంచి అమ్మాయిని ప్రేమిస్తూ వున్నాడుఅంటే-అలాగేతామూ చేసి - అలాంటి ఆనందకరమైన జీవితాన్నే గడపవచ్చని ప్రేక్షకులు-అంతా అని నేను చెప్పను కొంతమందైనా భ్రమతో ఉత్సాహపడుతారు. కాని అలాంటిపని దైవం ఈక జీవితంలో ఎంతవరకు సాధ్యమో, ఎంత నరకం విచారించటమో ఆలోచించరు పాపం! కాని ప్రత్యక్షంగా ఆచరణలోపెట్టి అవల అవస్థ పడుతారు.

కాబట్టి యిలాంటి చిత్రాలు తయారుచేసి ప్రేక్షకులమీద వదలకుండా వుండటం ఎంతైనా మంచిది.

—గిద్దలూరు గోపాలరావు

పసిరికలు -

- కామెర్లు

ఛఓడడ వసలేదు

★

డాక్టరు ఎ. రామయ్యంగారు,

రంగనాయకుల పేట, — నెల్లూరు.



## లారీడ్రైవర్లు కావలి

అనుభవము, యోగ్యత కలిగిన మంచి లారీ డ్రైవర్లు కావాలి. యెక్కడవుండు న్నా, యెక్కడకు పొమ్మన్నా పొయ్యే టట్లు వుండాలి. మంచిజీతము. మంచిసర్వీసు.

యు. బి. యస్. లిమిటెడ్

నెల్లూరు



## శ్రీ వనదేవి మూలికాఫార్మసి

చీమకుర్తిపోస్టు — ఒంగోలు తా॥

అజీర్ణభైరవి:- పిల్లల సకల రోగ ములు రూపుమాపి . బరువు, బలమును, పుష్టి -తుష్టి కలుగజేయును.

మకాం: ప్రతి నెల 1, 2 తేదీలు నెల్లూరు. 5, 6 తేదీలు మద్రాసు.

నారుకురుపులకు . మశేరియాకు గ్యారంటీ



## నారసింహ లేహ్యం




బంగారుతో చేరినది. మేహ ము, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రమును హరించి, బలమును వీర్య వృద్ధిని కలిగించును.

20 తు॥ డబ్బీ రు. 3—4—0 లు, పోస్టేజి రు. 0—15—0 లు. మా క్యాటలాగు ఉచితం.

పి. శి. ఏ. అండ్ కో.,

ఆయుర్వేదసమాజం. పెరిదేపి. నెల్లూరుజిల్లా








అందాన్ని—ఆనందాన్ని

రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు - నెల్లూరు.


# ఈవారంలో మనదేశం

[3 పేజీ తరువాయి]

దానిస్థానే, తీసికొనబడు బడులు వెంగాలు, బీహారులు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ, రెండు రాష్ట్రప్రభుత్వాలు వేరుగా వుంటూ, ఒక సమాఖ్యగా ఏర్పడి ఫెడరల్ లెజిస్లేచర్ ద్వారా ఉమ్మడి సమస్యలను పరిష్కరించుకోవాలనే క్రొత్త ప్రతిపాదన ఎంతవరకు సఫలీకృత మౌతుందో చెప్పడం సాధ్యంకాని విషయం. శాసనసభల స్థానాలను పెంచాలని మైసూరు మద్రాసులు కోరాయి. మండల సలహాల సంగతి ఎవ్వరూ అంతగా పట్టించుకో లేదు. కాగా యీ సంఘానికి సరిహద్దు తగా దాల నిర్ణయాధికారం వుండరాదనిమాత్రం

మైసూరు సూచించింది. ఈ మార్పులన్నిటినీ, పరిశీలించి వెంటనే వాటిని బిల్లులో చేర్చడానికి అలస్యంకావచ్చు కావున రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లును రాష్ట్రాలకు పంపిన రూపంలోనే పార్లమెంటులో ప్రతిపాదించి, రాష్ట్ర శాసన సభలు సూచించిన మార్పులను సెలక్టు కమిటీలో పరిశీలింప చేయాలనే కేంద్రప్రభుత నిర్ణయమే సముచితమైనది. కాశ్మీరు విషయంలో యుద్ధ ప్రమాదం వుందికాబట్టి, దేశ సైక్యత నేడు ఎంత అవసరమో పార్లమెంటు సభ్యులు గుర్తించి, బిల్లుపై చర్చలలో భాషా రాష్ట్ర వాద యుద్ధాలను కట్టిపెట్టి, జాతీయైక్యతను ప్రదర్శించి పార్లమెంటు సభ్యులు తమ దేశ భక్తిని చాటుకోవలసిన, విజ్ఞతను ప్రదర్శించాల్సిన అవసర మెంతేని కలదు.

◆ ◆ ◆

## కాంగ్రెసు లక్ష్యంలో మార్పు

కాంగ్రెసుసంస్థ లక్ష్యాన్ని "సహకార శ్రేయోరాజ్యం" నుండి "సోషలిస్టు సహకార శ్రేయోరాజ్యం" గా మార్చాలని కాంగ్రెసు కార్యవర్గం ఎ. ఐ. సి. సి. కి చేసిన సిఫారసు సముచితమైనట్టిది. ఈ సిఫారసును జూన్‌లో సమావేశమయ్యే ఏ.ఐ.సి.సి. ఆమోదించవలసియుంటుంది. అటుపిమ్మట కాంగ్రెసు మహాసభయొక్క ఆమోదానికి పంపబడుతుంది. ఈసిఫారసును ఏ.ఐ.సి.సి., కాంగ్రెసు మహాసభ ఆమోదించగలవనుటలో ఎట్టిసందేహంలేదు. సమాజంలో ప్రజలందరికీ సమానావకాశాలు, సమానమైన రాజకీయ ఆర్థిక సాంఘిక హక్కులుండాలనీ, శాంతియుత పద్ధతులద్వారా సోషలిస్టు సమాజాన్ని సృష్టించాలని ధ్యేయంగా ఆవడి కాంగ్రెసు, అమృతసర్ కాంగ్రెసూ; పార్లమెంటు,శాసన సభలు యింతకు పూర్వమే ఆమోదించాయి కావున కాంగ్రెసునిబంధనావళిలో ఈమార్పు విధిగా అవసరమైవుంది. ప్రజల జీవనపరిస్థితిని అభివృద్ధిపరచుట, ప్రపంచ శాంతిసౌభాత్రృత్వాలకొరకు కృషిచేయుట — కాంగ్రెసు లక్ష్యంగాపెట్టుకోవడంతో, కాంగ్రెసు సంస్థ, గాంధీ మరణానంతరం కొంత ప్రసవ వేదనలను గన్నైనా, నేడు గాంధేయ మార్గాన నడుస్తున్న దనటానికి, కాంగ్రెసు లక్ష్యంలోని ఈక్రొత్త మార్పే ప్రబల నిదర్శనం. ప్రతి పక్షాలు (ముఖ్యంగా కమ్యూనిస్టులుకూడా) కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు ప్రభుత్వాలపట్ల తమ పాత విధ్వంసక వ్యతిరేక వైఖరిని మార్చుకొని, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో సహకార ధోరణి ప్రదర్శించడం యీసందర్భంలో గమనార్హమైన విషయం.


## నపుంసకతైలం

అంగసరములు బింహిసత తెంచి, చిన్నదైనదో వంకర యున్నాప్రకారం అయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ల ప్రఖ్యాతి గలది. 1 సీసా రు. 10 లు వి. పి. రు. 1-4-0 లు కావలసినవారు రు. 1-4-0 పంపెది. ఇందులో స్పెషల్‌రకం అర్ధంయిగుణంకు రు. 25 లు.

డాక్టర్ రత్నం సన్సు (Z. N.)

మలకపేట బిల్డింగ్సు హైదరాబాద్-2.



స్థాపితము 1920 సంవత్సరము

## కుష్ఠు - బొల్లి

సమస్త చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స

కేటలాగు, సలహా, ఉచితము.

రెడ్డి అండ్ కో., ( రిజిస్టర్డు )

H. O. గోపాలపురం—తూర్పుగోదావరి జిల్లా

బ్రాంచి: కాపువీధి - నెల్లూరు












## వాయూలనే వ్రాస్తున్నా

[2 పేజీ తరువాయి]

పన్నులుమినహా మరొకటి తోయ్యకపోవడం. దీనికితోడు రెండవ పంచవర్ష ప్రణాళిక అంచనాలకు ధనంచాలదట — అందుకని నోట్లు అచ్చువేసి, వాటిసంఖ్యను పెంచచూడడంతో పరిస్థితుల పరిస్థితి - తారుమారయి పోతుంది.

దీనికి సమాధానం మన పెద్దలదగ్గర లేదనుకొన్నారేమో! బాబోయ్ వారి జొక్కసంతెరిస్తే కావలసినన్ని దొరుకుతాయి.

యీ బడ్జెట్లు ప్రణాళికలూ ఎందుకను కున్నారు? మీలాభంకొరకే కదా? వుత్పత్తి పెరుగుతుంది, దానితోకూడా జాతీయ సగటు ఆదాయం పెరుగుతుంది — మరి ఇప్పుడెవరు లాభపడుతారో లెక్కేసుకో అనేస్తున్నారు. వుత్పత్తి పెరుగుతుందినిజమే. పెరిగిందికూడా. సగటు జాతీయ ఆదాయంకూడా పెరుగుతుంది ఆ లెక్కప్రకారం. మరి ధరలుపెరిగితే వచ్చేదేమిటయ్యా అంటారా? అదేప్రశ్న తమాషా. మీగ్రామంలో ఒక పెద్దఆసామికి యీప్రణాళికలవల్ల కలిగిన వసతులవలన ధాన్యం వుత్పత్తి పెరిగిందనుకో. అల్లాగే ఇనుము యజమానికి వుత్పత్తి పెరిగిందనుకో. నీకూ—నాకూ దానివలన పెరిగిందేమిటి?ఏమిటి పెరుగుతుందంటే ఆదాయం అనున కోయంతాలెక్క చెబ్తే - లెక్క అందరి భాగాలు గ్రాసి — సగటున అందరి ఆదాయం పెరిగినట్లు చూపిస్తారు. యీ గొడవంతా మీకర్థం కాకపోయినా, ధరలు పెరగడం, కొనబోతే కొనలేని కారణం మాత్రం తెలిసి వస్తూంటుంది. ఇది ఇందులోవున్న రహస్యం. ఆర్యా! అంతలోకు కల్గితే ఎల్లాగయ్యా — రోగికి జబ్బునయం కావాలంటే వైద్యం తప్పదుకదా? వైద్యం ప్రారంభంలో కఠినంగానే కనుపించవచ్చు. కానిఅంత్యంలో నయమయితే సరిగదా ఆశిస్తారు ఆఖరివాదంగా. కాని యీ వైద్యం రోగాన్ని కుదుర్చుతుందో లేదో చెప్పలేముగాని, రోగిమాత్రం జయప్రదంగా కన్ను మూస్తాడు. అప్పుడు అసలురోగం ఖచ్చితంగా కుదిరినట్లేగదా!!

## స్టాలిన్ అడుగుజాడలలో

(2 పేజీ తరువాయి)

పెట్టడంలేదని వుపాధ్యాయులను తొలగించుచున్నారు. సరిగ్గా స్టాలిన్ తనవ్యతిరేకులను చరిత్రలోఎలా తుడిచివేశాడో-ఆదేపద్ధతిన చరిత్రను తిరగవ్రాయడం జరుగుతూంది. రష్యన్ చరిత్రను ఇప్పటికి మూడుసార్లు మూడురకాలుగా తిరిగి వ్రాశారు. ఇప్పుడిక నాలుగోసారి వ్రాస్తారట. కాని ఇదిమాటుకు వుంటుందని నమ్మకమేమిటి? రేపు కృశ్చేవ్ పడిపోయి - మరొకరువస్తే యిప్పటిచరిత్ర ఎగిరిపోవలసిందేనా? చరిత్రను ఎవరుపడితే వారు - ఎలాఅంటేఅలా వ్రాసేదేనా? అంతేగాదు స్టాలిన్‌ను స్తుతిస్తూ పాఠ్యగ్రంధాలలో కొన్ని పాఠాలు వున్నాయి. కావున కొన్నిస్కూళ్ళలో పరీక్షలు ఆపివేయబడ్డాయంటే, ఆల్లాపరిపాలకుల అంతఃకలహాలకు పిల్లలచదువును స్వస్తి చెప్పిస్తున్నారంటే నేటిపరిపాలనలో వచ్చినమార్పేమిటో బోధపడదు. స్టాలిన్ తనవ్యతిరేకులను ప్రజలమనసులలో కూడా లేకుండాచేయను చేసిన ఎత్తుగడలన్నీ నేటి కృశ్చేవ్ వర్గం అనుసరిస్తూంది. స్టాలిన్ జన్మదినోత్సవం ఆపివేయడం, బెర్లిన్ పతనం అనే సినిమాలో స్టాలిన్‌ను గొప్పగా చిత్రించారు గావున ఆ సినిమానే ఆపుచేయడం ఏమి తెలియచేస్తున్నాయి? కృశ్చేవ్ చెప్పే సమష్టి నాయకత్వం ఎల్లావుంటుందో యివి సూచనలు.

అన్నిటికన్నా వింతవిషయమేమిటంటూ రష్యన్ కమ్యూనిస్టుపార్టీ స్టాలిన్ విధానం తప్పవిందో లేదో-ఇక ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలు 'అవును అంతే-స్టాలిన్ తప్పు పద్ధతులే' నని వంతపాడేస్తున్నారు. టీటో ద్రోహియని రష్యానేత స్టాలిన్ అంటే-'హూరా!! అతడు ద్రోహే. తిరిగి కృశ్చేవ్ టీటో పిలుదంటే అంతే- అతడు పిలుదయి పోయ్యాడు. ఇప్పుడు స్టాలిన్ మరీఘోర మయ్యాడు. దీనినిబట్టి కమ్యూనిస్టుపార్టీలుఎల్లా రష్యాకు పరిచారకాలంచీలో వారికివారే చెప్పేయడం జరుగుతుంది. యీపరిణామం వెనుకనున్న నిగూఢసత్యాలు ఎన్నో బయటపడక తప్పవు. అప్పుడుగాని యీ పోకడయొక్క పూర్తి స్వరూపం తేల్చలేము. అందువలన— నేటి ఈ వైపరీత్యాలకు మూలమైనవారి విధానములలో మార్పు రానంతకాలం ఏదోమార్పు వచ్చేసిందని వూహించడం వగటికలమాత్రమే అవుతుంది.

—

భాస్కరామాత్య, తెనాలి.
ప్ర: ఆరోగ్యసూత్రాలూ, ప్రతి పౌరుడు చేర్చుకోవాల్సిన ప్రథమ చికిత్సలూ, వ్యాయామ విధానాలూ, — మొదలైన విషయాలమీద చక్కని డాక్యుమెంటరీ చిత్రాలను ఆంధ్ర గవర్నమెంటు ప్రజలకి అందచెయ్యడం అవసరం అనుకుంటాను. ఏమంటారు?
ఉ: చాలా అవసరం. ప్రధానమంత్రి గోపాలరెడ్డిగారు ఇలాంటి విషయమై శ్రద్ధ తీసుకుంటే బావుండును.

◆ ◆ ◆

ఏ. వి. రమణ, నెల్లూరు.
ప్ర: రేలంగి, శివరావు - ఇద్దరూ కలిసి ఎందులో నటిస్తున్నారు?
ఉ: ఈనాడు — రేలంగి వెలుగులో ఉన్నాడు. శివరావు చీకటిలో! వెలుగు వెలుగే! చీకటి చీకటే — రెండూ ఎలా కలుస్తాయి?

◆ ◆ ◆

పి. రాజారెడ్డి, నెల్లూరు.
ప్ర: నెల్లూరు సినిమా ప్రేక్షక సంఘములోని ప్రెసిడెంట్ — కాటన్ మార్కెట్ కంపెనీలో చార్టరర్, వైస్ ప్రెసిడెంట్ గుమాస్తా, ఆర్గనైజరు బుక్కర్, సెక్రటరీ మెసెంజర్ అంటువుంటున్నప్పుడు వాళ్ళు కాటన్ మార్కెట్‌కు ఎలా స్వస్తి చెప్తారు? కావున మీరు నెల్లూరువచ్చి సినిమా ప్రేక్షకసంఘంయొక్క కార్యనిర్వాహక వర్గసభ్యులను మార్చి, దాని అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాను. దీనిని గూర్చి మీ అభిప్రాయం వ్రాయండి.
ఉ: కాటన్ మార్కెట్‌లాంటి వ్యసనంలో సినిమా ప్రేక్షక సంఘ కార్యనిర్వాహక వర్గసభ్యులు తగుల్కొనడం నీచమని ఇదివరలో ఒకసారి వ్రాశాను. బాధ్యతకలిగిన ఇద్దరు వ్యక్తులు ఇక్కడకువచ్చి, నన్ను కలుసుకొని — అదంతా అబద్ధమనీ, గిట్టనివాళ్ల ప్రచారమనీ చెప్పారు. అలాంటి వ్యసనానికి ఆఫీసు చేరర్లు ఏమాత్రమూ దానులు కాకూడదనీ హెచ్చరించాను. వాళ్ళు వెళ్ళిపోయింతర్వాతకూడా నాకు ఇలాటి ప్రశ్నలు ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. దీన్ని గిట్టనివాళ్ళ ప్రచారం అనడానికి వీల్లేదనిపిస్తోంది.
నెల్లూరు సినిమా ప్రేక్షకసంఘ సర్వసభ్య సమావేశం జరిపి, — ఈ కాటన్ మార్కెట్ జూదగాళ్ల ఆటలు కట్టించండి.

◆ ◆ ◆

వి. జగన్మోహనరావు, విజయవాడ.
ప్ర: టెక్నికల్ వేల్యూస్ లేకపోయినా స్టార్ కేస్ట్ బ్రహ్మాండమయింది ఉంటే, చిత్రం డబ్బుగణించదూ?
ఉ: స్టార్ కేస్ట్ కంటే ప్రధానమయింది ఇతివృత్తం.

◆ ◆ ◆

యస్. వెంకటనారాయణరెడ్డి, బిట్రగుంట
ప్ర: ఈమధ్య మనచిత్రాలలో హాస్య సంభాషణల ధోరణి బావుండడంలేదు. ఇది రచయితల లోపమా? దర్శకులదా? లేక నిర్మాతదా?
ఉ: నిజానికి రచయితదే. బూతుసజపద్ద ద్వారా సంభాషణని చెప్పించడం హాస్యం కాదు. అది బూతే. అశ్లీలమే. సన్నివేశకల్పనలో హాస్యం తెగలిగిన రచయితే హాస్యాన్ని చక్కగా నడపగలుగుతాడు.

◆ ◆ ◆

జి. వి. రామమోహనరావు, నంద్యాల.
ప్ర: బి. యన్. రెడ్డి, కె. వి. రెడ్డి అనుభవజ్ఞులైన దర్శకులుగదా, వీరు కొత్తనటీనటులను చిత్రాలలో ఎందుకు అవకాశం ఇవ్వరు?

చిత్రజగత్ : మల్లార్

# ప్రశ్నోత్తరావళి

అన్ని ప్రశ్నలు సినిఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్ రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, స్పష్టమై .. గ వుండవలెను. —స. జ. రై.

ఉ: తమ అనుభవంమీద నమ్మకంలేక! లేదా కొత్తవాళ్లు పైకిరావడంమీద ఆశలేక!!

◆ ◆ ◆

ఏ. వి. సుబ్బయ్య, గూడూరు.
ప్ర: చిత్రం విజయవంతం కావడానికి దర్శకుడెంతవరకూ బాధ్యుడు?
ఉ: సారధి అతను.

◆ ◆ ◆

ప్ర: 'ఏదినిజం' చిత్రంలో కోర్టుసీను చూపించారే, అది ఏ కోర్టులో తీశారు?
ఉ: స్టుడియో కోర్టులో!

◆ ◆ ◆

ప్ర: సంగీతం సాహిత్యం నృత్యం చిత్రలేఖనం శిల్పంలాంటి లలితకళలలో - చిత్రవిజయానికి తోడ్పడేది ఏది?
ఉ: వీటి సమన్వయమే చిత్రం!

◆ ◆ ◆

జె. శంకరరెడ్డి, సిద్ధపోలు.
ప్ర: ఈనాటి చిత్రాల్లో — నాటకాల్లో లాగ పద్యాలు ఎక్కువ ఉంటున్నాయికదా? ఇహ చిత్రానికి - నాటకానికీ భేదం ఏమిటండి?
ఉ: నాటకం పోకడే చిత్రంపోకడ, అనుకునే అమ్మనుల హస్తాల్లో అల్లా నేవస్తాయిమరి!

◆ ◆ ◆

టి. మోహన్, కె. పోలూరు.
ప్ర: సినిమాలు చూడటంవల్ల యువ్వనుల మానసిక పరిస్థితి ఎలా వుంటుంది?
ఉ: యువ్వనుల మానసిక పరిస్థితుల్ని మార్చడం వుద్దేశంగా చిత్రాలు నిర్మించబడడంలేదు.

◆ ◆ ◆

కె. కోటిరెడ్డి, కోవూరు.
ప్ర: మన చిత్రాల్లోని నృత్యాల్లో జాతీయ సంప్రదాయం మృగ్యం అయిపోతోందేం?
ఉ: నిత్యజీవితంలోనే - జాతీయత మృగ్యమై పోతూన్నప్పుడు - ఇక చిత్రాలగురించీ నృత్యాలగురించీ బాధపడడం దేనికి?

◆ ◆ ◆

ఏ. వి. శంకరం, నెల్లూరు.
ప్ర: ప్రతిభావారి 'ఏదినిజం?' చూస్తుంటే - నాకు ఏదో ఇంగ్లీషు చిత్రం జ్ఞాపకానికొచ్చింది. ఇది కాపీకొట్టినకథ అనిపించింది. ఏది నిజం?
ఉ: మీ అభిప్రాయమే నిజం. "ఫ్యూజిటివ్" చిత్రానికి అనుసరణే - ఏదినిజం?

◆ ◆ ◆

ప్ర: 'ఏదినిజం' విజయవంతం కావడానికి కారణం?
ఉ: మానవ ఆవేశాల ప్రతిబింబాలుగా - పాత్రలు కొంచంగానైనా వాస్తవికం కావడం.

◆ ◆ ◆

పి. వి. సుబ్బారావు, గూడూరు.
ప్ర: జోయా ఫిలిమ్సువారి 'బాలసన్యాసమ్మ' ఆగిపోయిందని వింటున్నాము. ఇక ఆ చిత్రం పోలేదు, లేడీడాక్టరులా మూలపడినట్లేనా?
ఉ: పోలేదు. లేడీడాక్టరు చిత్రంలాగతి బాలసన్యాసమ్మకి మాత్రం పట్టదు. కేవలం షూటింగు జరుగుతూవుంటే - ఆగిపోయిందంటారేం? మూడొంతులు పైనే పూర్తయింది చిత్రం.

◆ ◆ ◆

ప్ర: 'రోజులుమారాయి' చిత్రంలో వహీదాచేత దప్పులనాట్యం చేయించారు. అదే మ్యూజిక్ డైరెక్టరూ - అదే డ్యాన్సు డైరెక్టరూ మళ్ళీ అలాటి నృత్యాన్నే - ప్రతిభావారి 'ఏదినిజం?' చిత్రంలో ప్రవేశపెట్టడంలో వుద్దేశం ఏమైవుంటుందండీ?
ఉ: ఆ మ్యూజిక్ డైరెక్టర్‌కీ, డ్యాన్సుడైరెక్టర్‌కీ - సృజనాత్మక శక్తి సన్నగిల్లి పోయివుంటుంది.

◆ ◆ ◆

పి. సుబ్బారాయుడు, కావలి.
ప్ర: చలన చిత్రం - కళా? పరిశ్రమా?
ఉ: ఏదైనా బావుండేది. మననిర్మాతలకృషిలో చలనచిత్రం రెంటికీ చెడ్డరేవడి అయింది. ఒక్కమాటలో చెప్పాలంటే చలనచిత్రం కేవలం వ్యామోహం!

◆ ◆ ◆

ప్ర: చలన చిత్రానికి సరైన ఇంగ్లీషు పదం తెలియజెయ్యండి?
ఉ: మూవీ.

◆ ◆ ◆

పద్దిపాటి కేశవాచార్యులు, ఒంగోలు.
ప్ర: యమ్. యస్. క్రిష్ణన్ - టి. ఏ. మధురంలు యిటీవల వచ్చుచున్న చిత్రాలలో కనిపించడం లేదేమి?
ఉ: అంతర్లీనమైన ఈనాడు లేకపోవడమే!

◆ ◆ ◆

పి. సుబ్రహ్మణ్యం, నెల్లూరు.
ప్ర: బి. యన్. రంగాగారి తెనాలి రామకృష్ణలో సీతారాం బహుమనీసుల్తానులలో ఒకడుగా నటించాడని మా స్నేహితుడంటున్నాడు నిజమేనా?
ఉ: నిజానికీ - మీ స్నేహితుడికీ చుక్కెదురనుకుంటాను.

◆ ◆ ◆

పి. వి. రామారావు, కాకినాడ
ప్ర: మనతారలు ఉన్నట్లుండి ఒక్కసారే లావు అయిపోతుంటారు సాధారణంగా. ఏం?
ఉ: అసాధారణమైన అలవాట్లవల్ల!

◆ ◆ ◆

ప్ర: మేకప్‌మీద ఉన్నతారకూ, ఇంటిదగ్గరవున్న తారకూ భేదం ఏమిటండీ?
ఉ: పురుగుకీ మిణుగురు పురుగుకీ ఉన్నంత!

◆ ◆ ◆

యస్. జాని, సత్తెనపల్లి.
ప్ర: సినిమాప్రేమకు నిర్వచనం చెప్పండి?
ఉ: సినిమాప్రేమ — కాకిబంగారం! కాదంటూరా మనిషూనీ చేసిన మాగేటుకాయ! కాపాలే 'చేతిలో కాయ!!!'

◆ ◆ ◆

ప్ర: 'ముద్దు' ను మన సెన్సార్‌బోర్డు అనుమతిస్తే మనతారలలో ఎంతమంది ముందుకొస్తారు?
ఉ: ప్రియులూ, తండ్రులూ, లేనితారలంతా!

◆ ◆ ◆

పి. శ్రీరామమూర్తి, నెల్లూరు.
ప్ర: తెల్లవారుఝామున నిద్రకళ్లతో - రంగుపూసిన ముఖాలతో ప్రణయదృశ్యాలలో నటిస్తూన్న మన నాయికా నాయకుల భావాలు ఎలాఉంటాయి?
ఉ: లోటస్ ఈటర్స్‌లా!

◆ ◆ ◆

ఆర్. సుబ్బన్న, కడప.
ప్ర: పెద్దస్టార్ వేల్యూలేని — 'ఏదినిజం?' చిత్రం బాగా పోవడం చూసి అయినా మన నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు ఇకనైనా స్టార్ వేల్యూమీద నమ్మకం వదులుకుంటూరంటారా?
ఉ: పుర్రెలో పుట్టినబుద్ధి పుడకలమీదకాని పోదన్నసామెత మీరెప్పుడూవినలేదా?

◆ ◆ ◆

ప్ర: నేటి మన సినిమాపరిశ్రమలో డిస్ట్రిబ్యూటరుకున్న స్థానం ఏలాంటిది?
ఉ: చింతామణిలో శ్రీహరిలాంటిది.

◆ ◆ ◆

ప్ర: పతివ్రత పాత్ర నటించిన నటే రంగసాని పాత్ర నటించాల్సి వచ్చినప్పుడు ఆమె మనస్సు ఎలా ఉంటుంది?
ఉ: ఏ ఎండ కాగొడుగు పట్టడమే ప్రధానం అనుకున్నదానికి - మనస్సేమిటి? ఒకలా వుండడమేమిటి?

◆ ◆ ◆

యం. కోటేశ్వర్, బుచ్చిరెడ్డిపాళెం.
ప్ర: ఈమధ్య దర్శక పితామహుడు హెచ్. యం. రెడ్డి బెంగుళూరు వెళ్లినసందర్భంలో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్సులో తాను తెలుగు, తమిళ, హిందీభాషల్లో చిత్రాన్ని నిర్మిస్తాన్నట్లు తెలియజేశారు. ఎంతవరకు వచ్చిందీప్రయత్నం?
ఉ: ఆయన 'ఘరానాదొంగ'! ఆయన ప్రయత్నం ఇంకా 'గుడ్డు' రూపంలోనేఉంది. పొదుగుతున్నాడు దర్శక పితామహుడు. పిల్లబయటికొస్తేగాని స్వరూపం ఎలా వుంటుందో తెలియదుమరి.

◆ ◆ ◆

జి. కృష్ణమూర్తి, అనంతపురం.
ప్ర: బొంబాయి ప్రభుత్వం టెలివిజన్ ప్రసారకేంద్రాన్ని త్వరలోనే నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తోందని అంటున్నారు. ఆంధ్ర ప్రభుత్వంకూడా ఇందుకు కృషి చెయ్యకూడదా? అయినా ఏ మాత్రం ఖర్చవుతుంది దీనికి?
ఉ: టెలివిజన్ ప్రసార కేంద్రాన్ని నెలకొల్పే స్థితిలో ప్రస్తుతం ఆంధ్ర ప్రభుత్వం లేదనుకుంటాను. ఏడెనిమిదిలక్షల ఖర్చు అవుతుంది.


పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోన్ నెం 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును

# ఆంధ్రప్రభ వతరంగాలు

(మొదటిపేజీ తరువాయి)

గాంధీగారు, సంజీవరెడ్డిగారి సాన్నిహిత్యముకూడా వున్నది జీవితప్రయం అల్లూరువారు విస్మరించ కూడదు. సంజీవరెడ్డిని వేరుపరచి, గోపాల రెడ్డిగారి తొక్కరిమీదనే వ్యతిరేక ప్రచారం చేస్తే మోసపోయ్యే వారుండరని ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తెలుసుకోడం మంచిది.

★

ప్రభుత్వానికి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సలహాలివ్వవచ్చు. ప్రజలకు జవాబు దారీ వహించేది, ప్రజల విమర్శలకు గురి అయ్యేది, ఎన్నికలలో ప్రజలముందు నిలిచేది కాంగ్రెస్ సంస్థకాబట్టి, ప్రజలకు సంబంధించిన అన్ని విషయాల్లో ప్రభుత్వానికి రాష్ట్ర కాంగ్రెస్ సలహాయివ్వడం అవసరంకూడా. కాని అవి నిర్మాణాత్మకమైనవిగా వుండాలె. ముఠాతత్వంతో చేసేవాటికి విలువవుండదు. అల్లూరువారుచేసే ప్రకటనలు ముఠాతత్వంతో కూడినవి కాబట్టే వాటిని లెక్కచెట్టేవారు లేరు.

★

లక్కరాజు సుబ్బారావు కమిటీ సూచించిన భూసంస్కరణలు యిప్పటికి బయట పడలేదు. ప్రభుత్వ ఆలోచనలోనేవున్నవి. కాని ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులుమాత్రం వాటిని సంస్కరణలక్రిందనే పరిగణించలేనని ప్రకటించారు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ ఏమిచెప్పిందో అదే చేయాలనేది తన అభిమతమని, అలా యిష్టంలేనివారు పదవులనుంచి తప్పుకోడం మంచిదని, వ్యక్తులతో నిమిత్తం లేదని సత్యనారాయణరాజు చాల వుదాత్తంగా ప్రకటిస్తున్నారు. వీరు ఏ భావంతో యీ మాటలంటున్నారో, ఎవరను ద్దేశించి యీ ప్రకటన గావిస్తున్నారో తెలియదు. కాని వీరు యీ విధంగా బహిరంగంగా ప్రకటించడంద్వారా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులాంటి బాధ్యతగలపదవికి వీరు చాల తేమోనని రుజువుచేసుకొంటున్నారు.

ఎన్నికల ప్రణాళిక అమలు జరుపకూడదనే కాంగ్రెసువాది వుంటాడా? తమవర్గ ముక్కచే ఎన్నికల ప్రణాళికను అమలు జరపగలిగినదని, తక్కినవారికి- అంటే నేటిమంత్రి వర్గానికి .అది యిష్టంలేదనే అభిప్రాయం ప్రజలలో కల్గించాలనే దురాలోచన తప్పితే యీ ప్రకటనకు అర్థమున్నదా?

లక్కరాజు సుబ్బారావుగారి కమిటీ సూచనలు అభ్యుదయకరం కాకుంటే దానికి జవాబుదారీ యీ మంత్రివర్గానిదౌతుందా? ఇలాంటి కమిటీలలో నిర్ణయించబడే వ్యక్తులను బట్టి, ఆయా సమస్యలపట్ల ప్రభుత్వ విధానం అర్థమౌతుంటుంది. భూసంస్కరణల సంఘానికి సుబ్బారావు గారిని నియమించడంలోనే అది ఎంత అభ్యుదయకర సూచనలు చేయగలదోననేది ఆనాడే అందరూ వూహించారు. వారి సూచనలు బాగులేవనేది అల్లూరువారికి యీ నాడు ఆశ్చర్యకరమైతే కావచ్చుగాని యితరులెవ్వరికీ ఆశ్చర్యంకాదు. ఈనాడు సుబ్బారావు కమిటీసూచనలు అభివృద్ధికరంగా లేవంటే, ఆ బాధ్యత ప్రకాశంగారి మంత్రివర్గం-అంటే, సంజీవరెడ్డిగారు - వహించవలసిందే గాని, అల్లూరువారు నింద వేయదలచినట్లు గోపాలరెడ్డిగారి ప్రభుత్వానిదికాదు.

ఇంకా, గోపాలరెడ్డిగారి ప్రభుత్వాన్ని గురించి కోరతగింది భూసంస్కరణలను అభ్యుదయ కరంగా రూపొందించమని, త్వరగా అమలు జరుపమని. ఈ నివాదాన్ని అల్లూరు వారు చేస్తే అందరూ సంతోషిస్తారు, సమర్థిస్తారుగాని, ముఠాతత్వముతో ఒకరిమీద అపవాదు వేయదలిస్తే, అదిమాత్రం వహించలేరు.

భూసంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వాల యిష్టా యిష్టాలు పనిలేదు. ప్లానింగు కమిషన్ ఒక విధానాన్ని రూపొందించింది. దాని ఆదేశం ప్రకారం వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపాల. అందువల్ల ఒకరి అభ్యుదయ దృక్పథంతోగాని, మరొకరి అభివృద్ధి నిరోధకత్వంతోగాని నిమిత్తం వుండదు. అయితే హైదరాబాద్ సంస్కరణలు ముందడుగు వేసినగా వున్నవి. ఆంధ్ర తెలంగాణాలు ఏకమౌతున్నవి కాబట్టి, భూసంస్కరణలూ ఏక విధంగా వుండక తప్పదు.

★

విశాలాంధ్ర అవతరణంతా తన మహిమనే విధంగా సత్యనారాయణరాజుగారు ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన ఆవిధంగా ప్రచారం చేసుకోడం ఎవరికీ అభ్యంతరంలేదు. అఘనతంతా వారికివచ్చినా ఈర్ష్యచెందేవారెవరూలేరు. కాని రంగాగారిమీద అదేపనిగా విషప్రచారం గావిస్తున్నారు. రంగాగారు విశాలాంధ్రను వ్యతిరేకిస్తున్నట్లు చిత్రిస్తున్నారు. ఈ విధంగా వారిని రాజకీయంగా దెబ్బతీయాలనేది రాజుగారి వుద్దేశం. రాజ్యసభలో రంగాగారు వుపన్యసించినపుడు కొందరు సభ్యులు వ్యతిరేకంగా కేకలేశారనే స్వల్ప విషయంగూడా కల్పించి చెప్పే నీచ స్థితికి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షు డంతటి వ్యక్తి దిగజారాడంటే, విచారం కల్గుతున్నది.

రంగాగారు విశాలాంధ్రను వ్యతిరేకించలేదు. తెలంగాణావారి సుహృద్భావంతో దానిని సాధించచాలనేది వారి అభిమతం. నిర్బంధంగా యిప్పుడే ఏకీకరణ జరిగితే ఎన్నో చిక్కులున్నాయని, అది ఆంధ్రరాష్ట్రానికి నష్టదాయకమని రంగాగారి వుద్దేశ్యం. అందువల్లనే అయిదు సంవత్సరాలపాటు వారు వేరుగావుంటే, వారి సమస్యలు వారికి తెలిసివస్తాయని, అప్పుడు ఏకీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వారి అభిప్రాయం. అయిదు సంవత్సరాలు జరిగినతర్వాత, తెలంగాణావారు ఏకీకరణకు అంగీకరించరనేదానికి ఆస్కారం లేకుండుటకు, ఫజులాలీ సంఘం సూచించినవిధంగా అయిదేళ్ల అనంతరం తెలంగాణా శాసనసభ తీర్మానంతో నిమిత్తం లేకుండా, తెలంగాణా అయిదేళ్లతర్వాత ఆంధ్రలో చేరిపోవాలని రంగాగారు రాజ్యసభలో సూచించారు. ఇది విశాలాంధ్రకు వ్యతిరేకమో, అనుకూలమో పాఠకులే నిర్ణయించుకోడం బాగుంటుంది.

విశాలాంధ్ర -విశాలాంధ్ర అంటూ గాలి వాటంగా నినాదాలిస్తున్న యీ నాయకులలో ఎంతమంది హృదయపూర్వకంగా విశాలాంధ్రను వాంఛిస్తున్నారంటారు? నిర్బంధంతో తెలంగాణావారిని కలుపుకోవడం మనకు నష్టదాయకమని, వారు కలిసివచ్చినపుడు ఏకీకరణ జరగడం వుత్తమమని భావించే నాయకులు మాకు తెలిసి ఎంతోమంది వున్నారు. కాని వారు ఆ అభిప్రాయాలను బయటపెట్టరు. గాలికిఎదురుపోవడం యిష్టంలేకుండడమే దీనికి కారణం గావచ్చు. ఇంతెందుకు విశాలాంధ్ర కొరకు ఆకాశం బ్రద్దలయ్యేటట్లు అరచిన సంజీవరెడ్డిగారే, అది మనకేమీ లాభదాయకంగా లేదనే అభిప్రాయం వెలిబుచ్చారు. చీప్ పాపులారిటీ కొరకు అందరితోపాటు అరవ కుండడమే రంగాగారు చేసిన పొరపాటని మా అభిప్రాయం. విశాలాంధ్ర కావాలని హృదయంలో వున్నా లేకపోయినా, ప్రజాభిమానాన్ని పొందను యిదే తరుణం కాబట్టి, ఢిల్లీ ప్రయాణాలలో స్టేషన్లకొక ప్రకటన గావించుకొంటూ వ్యవహరించారు కొందరు నాయకులు. ఆపని రంగాగారు చేయలేకపోయారు. అంతేగాని రంగాగారు విశాలాంధ్రకు ఏనాడూ వ్యతిరేకి కారు. వారు రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా వుండగా విశాలాంధ్రను కోరుతూ తీర్మానించారన్నది గుర్తుంచు కొన్నపుడు, అసలు ఆంధ్రరాష్ట్రాన్నే సంజీవరెడ్డిగారి బోటి నాయకులు మొదట మొదట వ్యతిరేకించారన్నది మరచిపోకుంటే, రంగాగారి మీద నేడు అల్లూరు రాజుగారుచేసే విషప్రచారం ఏవుద్దేశ్యంతో చేయబడుతున్నది అర్థమవుతుంది. ఇలాంటి కుయుక్తులతో, దుష్ప్రచారాలతో వ్యక్తులకు వున్న విలువ పోదు, లేని విలువ రాదు అనేది రాజుగారు గుర్తించడం మంచిది.

—మా రాజకీయ పరిశీలకుడు.

---

## నీడలు — జాడలు

(4 పేజీ తరువ)

తున్నది సోషలిస్టు విప్లవమేనని గుర్తించారు. ప్రధాని నెహ్రూ విదేశాంగనీతి ప్రపంచ శాంతికి, జాతీయ స్వాతంత్ర్యాన్ని సుస్థిరం జేయడానికి దోహదంజేస్తున్నదని బల్లగుద్ది చెప్తున్నారు.

కొంతవరకు అజయఘోష్‌వర్గం సోవియట్ నాయకుల ధోరణిని అనుసరించినా, ఇంకా భారతప్రభుత్వం సామ్రాజ్యవాదంతో రాజీపడి దానితోకలసి పోరాటం సాగిస్తున్నదని వాదించడంబాదిగా యీ వర్గంకూడా అవాస్తవిక ప్రపంచాన్నుండి యింకా బయట పడ్డట్టులేదు. భారత పెట్టుబడిదారులలో కలుగబోవుభేదాలు సద్దుబాటుకాని పరిస్థితులు ఏర్పడినపుడు అంటే కాంగ్రెస్ బలహీనపడ్డప్పుడు నెహ్రూప్రభుత్వాన్ని దించివేసి దానిస్థానే పీపుల్స్ డెమొక్రటిక్ గవర్నమెంటును స్థాపించాలని అజయఘోష్ కలగంటున్నాడు. అజయఘోష్‌వర్గంకూడా పాత అనుభవాలనుండి గుణపాఠం నేర్చుకున్నట్లు కనుపించదు.

కాని జోషీ వర్గమొక్కటే వాస్తవిక పరిస్థితులను గుర్తించినట్లు కనుపిస్తున్నది. నెహ్రూ ప్రభుత్వ విధానం పరిపాలనాల జాతీయ విధానం, సామ్రాజ్యవాదులతో చేతులుకలిపే ప్రభుత్వం ఏదీ ఇట్టి విధానాన్ని అనుసరించజాలదు, కావున నెహ్రూ ప్రభుత్వంతో కలసి పనిచేయాలనేది జోషీ వాదం.

సిద్ధాంత రీత్యాను, ఆచరణరీత్యాను జోషీ వాదమే సరైంది. ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా సాంఘిక న్యాయసాధన లక్ష్యంగా, సోషలిజం సంస్థాపనధ్యేయంగా నెహ్రూ ప్రభుత్వ అధ్వర్యాన ఒక శాంతియుత మహా విప్లవం కొనసాగుతుండడం నాటు కమ్యూనిస్టులు కానరాలేకపోవడం వారి దురదృష్టమనే చెప్పాల. మార్క్సు లెనినులు ఎన్నడో వ్రాసిపెట్టిన పాత్య పుస్తకాల్లోని సూత్రాలను పట్టుకొని క్రీడుతూ ఇంకా విప్లవనాదం పాడుతుండడం, వారి భావదాస్యాన్ని వారి విజ్ఞతా రాహిత్యాన్ని చాటుతున్నదే కాని మరేమీ కాదు.

మార్క్సు పంథాలోని శాస్త్రీయ సోషలిజమే లక్ష్యంగా వుండనక్కరలేదు. వివిధ రూపాలలో సోషలిజం సంస్థాపించ బడవచ్చు. ప్రజాస్వామిక విధానంగూడా అందుకనువైన మార్గము" అని కమ్యూనిస్టు అధికారులు క్రుశ్చేవ్, మికోయాన్‌లు 20వ సోవియట్ కమ్యూనిస్టు మహాసభలో బల్లగుద్ది చెప్పిన తర్వాతకూడా నాటు కమ్యూనిస్టులకు వివేకోదయం కలగలేదంటే విచారం కలుగుతున్నది.

అంతే కాదు. పాత విప్లవధోరణులే పూర్తిగా మారిపోతున్నవి. రష్యాప్రథమ డిప్యూటీ ప్రధాని అనాస్తాస్ మికోయన్ మాస్కోమహాసభలో ప్రవచించిన మూడుగతాల అధునాతన విప్లవమార్గాలు యీ సందర్భంలో గుర్తించదగి యున్నవి. 1. సైనావిధానం:- కొన్ని వర్గాలతో రాజీపడి, గొరిల్లాయుద్ధం సాగించడం, 2.యుగోస్లావియామార్గం:-శత్రువులతో ప్రతిఘటనోద్యమం, 3. జకోస్లోవేకియాలో 1948లో కమ్యూనిస్టులు దెబ్బతీసిన వ్యూహం.

జకోస్లోవేకియాలో కమ్యూనిస్టులు శ్రామిక వర్గాలతోనేకాక బూర్జువాపార్టీలతోకూడా చేతులు కలిపారు. అక్కడ అనుసరించిన యునైటెడ్ ఫ్రంటు వ్యూహాన్నే జోషీకూడా నేడు యిండియాలో కమ్యూనిస్టులను అనుసరించమని పరోక్షంగా చెప్తున్నారు.

సోషలిజానికై వెుగ్గను చూపుతున్న ప్రత్యేక పరిస్థితులను కమ్యూనిస్టు పార్టీలు గుర్తించడంలేదని మాస్కో సభలో మొలటావ్ చేసిన విమర్శను యీ సందర్భంలో గుర్తించడం అవసరం.

ఏదైనా కానివ్వండి! ఈ ప్రవాహ వేగంనుండి కమ్యూనిస్టులు ఎలా బయట పడగలరో వేచిచూస్తాం. పాల్ఘాట్ మహాసభలో వారను సరించు మార్గాన్నిబట్టే ఇండియా కమ్యూనిస్టుల భవితవ్యాన్ని నిర్ణయించవలసి యుంటుంది. ముందుగా జోస్యం చెప్పడం మంచిది గాదు.

---


### Wanted

An S. S. L. C. Passed (or more than that) female teacher to coach four female Children in a village near Nellore. Boarding free. Apply for particulars stating minimum remuneration.

—Box No. 106
Zamin Ryot - Nellore.


---


కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. S. 400 of 54. E. P 116 of 56

షేక్ పాట్సా వురఫ్ సాబ్ —వాది.

గదతాటి రామయ్య —ప్రతివాది.

యీక్రింది షెడ్యూలు దాఖలాఆస్థి వేలంకు గాను 21—6—1956 తేదికి వాయిదా వేయబడి యున్నది.

ఆస్థి షెడ్యూలు:- కావలి గ్రామంలో II బిట్టులో ప్రతివాదికి హక్కు అనుభవముగల నెం 385 రు పట్టాదాఖలా కోరుమానాలే సర్వేనెం 1673/2 రు యె 4—68 ట్లలో యె 0—80 సెంట్లుకు హద్దులు:- [తూ] పాయదలకాల్వ [ద] కప్పల వెంకయ్య భూమి [ప] పులకకాల్వ [వు] కాకి వులగలయ్యభూమి. యీ హద్దులలోని మెట్టభూమి. యీఆస్థి రు. 365/- లకు నెల 1-కి 100-కి రు. 1/- వెఖను వడ్డీతోటి చెల్లించేలాగున వాదికి ప్రతివాది వ్రాయించియిచ్చిన అడుమానం ఆసలుఖాయిదాలు రు. 550/- లకు లోబడి క్రయం రు 200/-.

—కె. కోదండరామిరెడ్డి, వాదిఅడ్వకేటు.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170, Thipparajuvari St. Nellore.